A DYNAMIC FILM WEEKLY

# చిత్రాంజలి

శుక్రవారం 13 జూన్ 2025

వెల: రూ.40/-




uv creations
VICTIM. CRIMINAL. LEGEND.
FIRST FRAME ENTERTAINMENTS
GHAATI
A KRISH JAGARLAMUDI FILM
PRODUCED BY RAJEEV REDDY, SAI BABU JAGARLAMUDI
MANOJH REDDY KATASANI THOTA THARRANI NAGAVELLI VIDYA SAGAR
SAI MADHAV BURRA CHINTAKINDI SRINIVAS RAO VENKATA SWAMY NAKKA, CHANAKYA REDDY TOORUPU RAM KRISHAN RAJU SUNDARAM
AISHWARYA RAJEEV SESHU KUMAR.M RAGHAV TAMMAREDDY BHAVANI VARA PRASAD CHEBROLU
UJWAL ANIL&BHANU VAMSI-SHEKAR
TELUGU • HINDI • TAMIL • MALAYALAM • KANNADA
RELEASE
JULY 11TH
WORLDWIDE IN THEATRES
ADITYA MUSIC

A DYNAMIC FILM WEEKLY
చిత్రాంజలి
సంపుటి: 25 - సంచిక: 25
13 జూన్ 2025
20 పేజీలు వెల: రూ.40/-

ఎడిటర్ & పబ్లిషర్
ఏదుల జయప్రకాష్

డిజైనర్
వాసు N.S. పంట

కార్యాలయం:
JP MEDIA
# 3, ఫిలింనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాంప్లెక్స్, ఫిలింనగర్,
హైదరాబాద్- 500 096.
ఫోన్: 9959202958

E-mail:
chitranjali2@gmail.com

# శేఖర్ కమ్ములని అభినందించిన మెగాస్టార్ చిరంజీవి

సక్సెస్ ఫుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల సినీ ఇండస్ట్రీలో 25 ఏళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో మెగాస్టార్ చిరంజీవిని కలిశారు శేఖర్‌కమ్ముల. ఈ సందర్భంగా '25 ఇయర్స్ అఫ్ శేఖర్ కమ్ముల' సెలబ్రేటింగ్ ది సోల్ అఫ్ స్టొరీ టెల్లింగ్ పోస్టర్‌ని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేసి ఆయన్ని అభినందించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ శేఖర్ కమ్ముల సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ చేశారు.

"టీనేజీలో ఒక్కసారి చిరంజీవి గారిని దగ్గరగా చూశాను. 'ఈయనతో సినిమా తీయాలి' అనే ఫీలింగ్. అంతే. నేను ఇండస్ట్రీకి వచ్చి 25 ఇయర్స్. lets celebrate అని మా team అంటే నాకు గుర్తొచ్చింది చిరంజీవిగారే. కొన్ని generations inspire చేసిన personality ఆయన. chase your dreams, success మనల్ని follow అయి తీరుతుంది'అన్న నమ్మకం ఇచ్చింది చిరంజీవి గారే. so, నా 25 years journey celebration% అంటే ఆయన presenceలోనే చేసుకోవాలి అనిపించింది. Thank You Sir. momentsలోనే కాదు, నా టీనేజ్ నుండి మీరు నా ముందు ఇలాగే ఉన్నారు' అని శేఖర్ కమ్ముల రాసుకొచ్చారు. చిరంజీవితో కలిసి దిగిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

'ఆనంద్, 'గోదావరి', 'హ్యాపీ డేస్', 'లీడర్', 'ఫిదా' 'లవ్ స్టోరీ' లాంటి కల్ట్ క్లాసిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు శేఖర్ కమ్ముల. ప్రస్తుతం ధనుష్, నాగార్జున హీరోలుగా పాన్ ఇండియా మూవీ 'కుబేర' తో అలరించడానికి రెడీ అయ్యారు. జూన్ 20న తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.











# రెమ్యునరేషన్ తగ్గించిన ది రాజాసాబ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుసగా సినిమాలను చేస్తున్నాడు. ఇప్పటికే దర్శకుడు మారుతి డైరెక్షన్‌లో హారర్ కామెడీ చిత్రం 'ది రాజాసాబ్'లో నటిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఇక ఈ సినిమా కోసం ప్రభాస్ ఓ విషయంలో చాలా తగ్గించినట్లు తెలుస్తోంది.

రాజాసాబ్ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టి.జి.విశ్వప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. అయితే, ఈ సినిమా కోసం ప్రభాస్ తన రెగ్యులర్ రెమ్యునరేషన్ రూ.150 కోట్లు కాకుండా రూ.100 కోట్లు మాత్రమే తీసుకుంటున్నాడట. ఈ సినిమా కోసం ఆయన రూ.50 కోట్లు తగ్గించినట్లు తెలుస్తోంది. దీనికి కారణం కూడా ఉందని తెలుస్తోంది.

గతంలో ప్రభాస్ నటించిన 'ఆదిపురుష్' చిత్రంతో ఈ నిర్మాత నష్టాలను చవిచూశారు. అందుకే, ఇప్పుడు ఆయన కోసం ప్రభాస్ తన రెమ్యునరేషన్ తగ్గించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా ప్రభాస్ రాజాసాబ్ చిత్రంతో బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్ అందుకోవడం ఖాయమని చిత్ర యూనిట్‌తో పాటు అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ చిత్రం

# స్పెషల్ సాంగ్‌లో కేతిక

మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. దర్శకుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. అయితే, ఈ సినిమాకు సంబంధించి సినీ సర్కిల్స్‌లో మరో కొత్త వార్త చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్‌ను ప్లాన్ చేశాడట ప్రశాంత్ నీల్. ఇక ఈ సాంగ్‌లో ఏ హీరోయిన్‌ను తీసుకోవాలా అనే ఆలోచనలో ఉన్నారట మేకర్స్. గతంలో ఈ సాంగ్‌లో రష్మిక కనిపించే ఛాన్స్ ఉందని వార్తలు వచ్చాయి. అయితే, ఇప్పుడు ఈ సాంగ్‌లో యూత్‌లో మంచి క్రేజ్ ఉన్న బ్యూటీ కేతిక శర్మను తీసుకునేందుకు చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల 'సింగిల్' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న కేతిక, నిజంగానే ఎన్టీఆర్ సినిమాలో ఛాన్స్ కొట్టేస్తే అది ఆమెకు బాగా కలిసొస్తుందని అభిమానులు అంటున్నారు. మరి నిజంగానే ఎన్టీఆర్ 'డ్రాగన్'లో స్పెషల్ సాంగ్‌లో కేతిక సర్‌ప్రైజ్ చేస్తుందా అనేది చూడాలి.





# 11 కోట్లు వెనక్కి ఇచ్చేసిన హరిహర వీరమల్లు

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన లాంగ్ అవైటెడ్ సినిమానే హరిహర వీరమల్లు. దర్శకులు క్రిష్ జాగర్లమూడి అలాగే జ్యోతికృష్ణ తెరకెక్కించిన ఈ సినిమా పవన్ కెరీర్‌లోనే బహుశా ఎక్కువ సార్లు వాయిదా పడింది కాబోలు. అయితే ఈసారి మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వచ్చేస్తుంది అనుకున్న సమయంలో కూడా వాయిదా పడటం అనేది అభిమానులులో మరింత ఆసక్తి తగ్గించేసింది.

అయితే ఆల్రెడీ పవన్ కళ్యాణ్ తీసుకున్న 11 కోట్ల అడ్వాన్స్ వెనక్కి ఇచ్చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఇక ఇది కాకుండా ఓవర్సీస్ మార్కెట్‌లో ఇది వరకే బుకింగ్స్ చేసుకున్న ఆడియెన్స్‌కి కూడా టికెట్ డబ్బులు వెనక్కి ఇవ్వడం స్టార్ట్ అయ్యిందట. దీనితో వీరమల్లు మేకర్స్ చెప్పకపోయినా ఖరారు అయ్యిందని చెప్పక తప్పదు. ఇక కొత్త డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.







# కుబేరపై 2000% నమ్మకం ఉంది

## -కుబేర స్టార్-స్టడెడ్ ఆడియో లాంచ్ ఈవెంట్‌లో హీరో ధనుష్

**ధనుష్-నాగార్జున హీరోలుగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు-తమిళ ద్విభాషా చిత్రం 'కుబేర' ఆడియో లాంచ్ చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమానులు, మీడియా, చిత్ర పరిశ్రమ నుండి ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హీరోలు ధనుష్, నాగార్జున, హీరోయిన్ రష్మిక మందన్న, దర్శకుడు శేఖర్ కమ్ముల, మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్, నిర్మాతలు సునీల్ నారంగ్, జాన్వి నారంగ్, భరత్ నారంగ్, సిమ్రాన్ నారంగ్, సినిమాటోగ్రాఫర్ నికేత్ బొమ్మి, ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, లిరిక్ రైటర్స్ వివేక, చంద్రబోస్, నంద కిషోర్ పాల్గొన్నారు. వారందరూ ఈ సినిమా గురించి తమ ఉత్సాహాన్ని పంచుకున్నారు.**



**హీరోయిన్ రష్మిక మందన్న మాట్లాడుతూ..** మీ ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. ఐ లవ్ యూ టూ. తన సినిమా వరల్డ్‌లోకి నన్ను తీసుకొచ్చినందుకు శేఖర్ కమ్ముల గారికి కృతజ్ఞతలు. కుబేర నా కెరీర్ లో చాలా స్పెషల్ ఫిల్మ్. ధనుష్‌తో మళ్ళీ కలిసి పనిచేయాలని వుంది. ఈసారి పూర్తి స్థాయి రొమాంటిక్ చిత్రం చేయాలని వుంది' అన్నారు.

**దేవి శ్రీ ప్రసాద్ మాట్లాడుతూ..** ఈ చిత్రంలోని పాటలు, పోయిరా మామా, ట్రాన్స్ ఆఫ్ కుబేరా పట్ల అభిమానులకు చూపిన ప్రేమకు కృతజ్ఞతలు. కుట్టి నుండి వెంగై వరకు, ఇప్పుడు కుబేరా వరకు ధనుష్‌తో తన సంగీత ప్రయాణాన్ని కొనసాగిస్తూ, మరొక విజయవంతమైన సహకారం కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని'అన్నారు.

**నిర్మాతలు పుష్కర్ రామ్మోహన్, సునీల్ నారంగ్ మాట్లాడుతూ..** ఈ సినిమాకి అందరూ సపోర్ట్ చేశారు. ధనుష్‌గారు అద్భుతమైన వ్యక్తి. నాగార్జునగారు ఇండియా మన్మధుడు. ఇలా అద్భుతమైన తారాగణం కలిసి చేసిన ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా మా టీం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం' అన్నారు.

**దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ..** ధనుష్ అద్భుతమైన వ్యక్తి, నటుడు, దర్శకుడు, నిర్మాత, గాయకుడు, గీత రచయిత, అరుదైన ఆల్ రౌండర్. కుబేరా ఒక అద్భుతమైన చిత్రం. ధనుష్, నాగార్జున గారి పెర్ఫార్మెన్స్ మెస్మరైజింగ్ గా వుంటుంది. కుబేర బ్రిలియంట్ ఫిల్మ్. ఆడియన్స్ కి చాలా న్యూ ఎక్స్ పీరియన్స్ వుంటుంది. మూవీ టీంకు హృదయపూర్వక కృతజ్ఞతలు'తెలిపారు.

**హీరో నాగార్జున మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. అడయార్ లో పుట్టి, గిండి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకున్నాను. చెన్నై కుటుంబంలో వివాహం చేసుకుని, ఇక్కడే తన కెరీర్‌ను ప్రారంభించాను. చెన్నై ప్రేక్షకుల నుండి సంవత్సరాలుగా తనకు లభించిన ప్రేమకు కృతజ్ఞతలు. "కుబేర' ఆడియన్స్‌కి ఖచ్చితంగా నచ్చుతుంది. శేఖర్‌కమ్ములగారు సినిమాని అద్భుతంగా తీశారు. ఈ సినిమా తర్వాత సూపర్‌స్టార్ రజనీకాంత్ కూలీ ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేయడానికి రెడీ వుంది'అన్నారు.

**హీరో ధనుష్ మాట్లాడుతూ..** "ఓం నమః శివాయ". "ఇది కలి కాలం, ద్వేషం, ప్రతికూలత, అసూయ వృద్ధి చెందే సమయం. చెడు మంచిపై విజయం సాధిస్తున్నట్లు అనిపిస్తుంది. శేఖర్ కమ్ములగారు ప్యూర్ సోల్ వున్న వ్యక్తి. సినిమాకి ఎంతగానో సపోర్ట్ చేసిన నిర్మాతలు సునీల్, జాన్వి నారంగ్‌కు కృతజ్ఞతలు. తిరుపతి ఎండలో చెప్పులు లేకుండా, చిరిగిన బట్టలు ధరించి, బిచ్చగాడిని నటించిన విజవల్ వెరీ మెమరబుల్. ఆ అనుభవం జీవితంలోని ముఖ్యమైన సత్యాలను గుర్తు చేసింది, బనారస్‌లోని రాంఘ్రూనా చిత్రీకరణ సమయంలో, చితుల మధ్య గడిపిన సమయంలో "దురాశ, డబ్బు, ప్రాపంచిక సుఖాలు – అవి ఏమీ శాశ్వతం కాదని అర్ధమైయింది, "స్వచ్ఛమైన మనసు ముఖ్యం. కుబేర దానిని తెలియజేస్తుంది. ఈ చిత్రం చూపే ఇంపాక్ట్ గురించి నాకు 2000% నమ్మకం ఉంది' అన్నారు.

అద్భుతమైన తారాగణం, టాప్ టెక్నికల్ టీంతో వస్తున్న కుబేర గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రం జూన్ 20న గ్రాండ్‌గా విడుదల కానుంది.

## 'కుబేర' నుంచి సెకండ్ సింగిల్ అనగనగ కథ రిలీజ్

**ధనుష్-నాగార్జున హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్-ప్యాక్డ్ డ్రామా 'కుబేర' టీం దూకుడుగా ప్రమోషన్స్ చేస్తోంది. తాజాగా రిలీజ్ చేసిన సెకండ్ సింగిల్ అనగనగ కథ సినిమా పవర్ ఫుల్ మోరల్ కోర్ కి పర్ఫెక్ట్ మ్యూజిక్ ప్రజెంటేషన్ ని అందిస్తోంది. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై అంచనాలని పెంచుతూ కొత్త సాంగ్ సినిమా సారాంశాన్ని తెలియజేస్తోంది. ఇది దురాశ, అవినీతి మధ్యలో చిక్కుకున్న దుర్బలమైన మానవత్వం ఇతివృత్తాలతో డీప్ గా కనెక్ట్ అయ్యే సాంగ్. చార్ట్‌బస్టర్ మాస్ నంబర్‌లకు పేరుగాంచిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ అనగనగ కథ ని మనసుని కదిలించే ట్రాక్ గా కంపోజ్ చేశారు. గేయ రచయిత చంద్రబోస్ ఆర్థిక అసమతుల్యత, డబ్బు అవినీతి ప్రభావం వంటి సమస్యలను పరిష్కరించడానికి లోతైన పదాలతో అందించిన సాహిత్యం అద్భుతంగా వుంది. ఈ పాట నైతిక దిక్సూచిగా, ప్రేక్షకులకు ఎమోషనల్ గా కనెక్ట్ అవుతోంది. హైదే కార్తీ, కరీముల్లా వోకల్స్ ట్రాక్ కు మరింత ఎనర్జీ నింపాయి. ధనుష్, నాగార్జున డిఫరెంట్ అవతార్స్ లో కనిపించడం ఆకట్టుకుంది. వారి ఎక్స్ ప్రెషన్స్ డిఫరెంట్ ఐడియాలజీని ప్రజెంట్ చేస్తున్నాయి. సంపద, హోదాపై వ్యామోహంతో ఉన్న సమాజం ఒత్తిళ్ల ద్వారా రూపొందించబడిన కాంప్లెక్స్ క్యారెక్టర్స్ ని సూచించే స్నిప్పెట్‌లలో వారి పెర్ఫార్మెన్స్ ఎమోషనల్ గా వుంది.**




# షష్టిపూర్తి టీమ్‌ని అభినందించిన ఇళయరాజా

“మా ‘షష్టిపూర్తి’ చిత్రానికి ఇంత క్రేజు, గుర్తింపు లభించడానికి ప్రధాన కారణం ఇళయరాజాగారు. ఆయన ప్రోత్సాహాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను. ఇదే ఊపుతో ‘మా ఆయి క్రియేషన్స్ బ్యానర్‘ లో మరిన్ని మంచి సినిమాలు తీస్తాను. హీరోగా, నిర్మాతగా చాలా వృద్ధి లోకి వస్తావని ఆయన నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఇంతకన్నా నాకేం కావాలి” అని సంబరపడిపోయారు రూపేష్.

నటకిరీటి డా.రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేశ్, ఆకాంక్ష ప్రధాన పాత్రల్లో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్‌పై రూపేశ్ నిర్మించిన చిత్రం ‘షష్టిపూర్తి’. పవన్ ప్రభ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదలై, ప్రజాదరణ పొందుతోంది.

ఇళయరాజా పుట్టిన రోజు సందర్భంగా చెన్నై వెళ్లి మరీ ఇళయరాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసింది ‘షష్టిపూర్తి’ బృందం. డా.రాజేంద్రప్రసాద్, ఇళయరాజాకు పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంలో డా.రాజేంద్రప్రసాద్ ‘ఏప్రిల్ 1 విడుదల‘, ‘ ప్రేమించు పెళ్ళాడు‘ చిత్రాల్లోని పాటల్ని పాడితే, “బాగా పాడుతున్నావ్ ప్రసాద్ “ అని మెచ్చుకున్నారు. ఇళయరాజా గంటసేపు రాజేంద్ర ప్రసాద్, రూపేష్, పవన్ ప్రభ, పాటల రచయిత చైతన్య ప్రసాద్, కెమెరామెన్ రామ్ తో ముచ్చటించి, ‘షష్టిపూర్తి‘ లాంటి మంచి ప్రయత్నం చేసినందుకు అభినందించారు.

# డకాయిట్ ఫైర్ థీమ్ రిలీజ్




అడివి శేష్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ థ్రిల్లర్ ‘డకాయిట్. ఇటీవలే విడుదలైన ఫైర్ గ్లింప్స్ ఇంటెన్స్ యాక్షన్, స్టైలిష్ విజువల్స్ తో అదిరిపోయింది. నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. విజువల్‌గా ఫైర్ గ్లింప్స్ కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. తాజాగా ఫైర్ థీమ్ రిలీజ్ చేశారు మేకర్స్. భీమ్స్ సిసిరోలియో ఫైర్ థీమ్‌ని పవర్ ఫుల్‌గా కంపోజ్ చేశారు. ఇది ఆడియన్స్‌కి ఒక మ్యూజికల్ ఫీస్ట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తోంది. అన్ని మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో వుంది. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్. షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సుప్రియా యార్లగడ్డ నిర్మాతగా, అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఈ క్రిస్మస్, డిసెంబర్ 25న గ్రాండ్ థియేట్రికల్ విడుదల కానుంది. ఈ హాలిడే బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోందని చెప్పడం ఎలాంటి సందేహం లేదు. శేష్‌కు ఇది తొలి హాలిడే రిలీజ్ కావడం విశేషం.



## మోర్ ఫ్యామిలీ డ్రామా.. మోర్ ధమాకా..

# రానా నాయుడు సీజన్2



ఫిక్సర్ మళ్లీ తిరిగొచ్చాడు.. అయితే ఈసారి తన కుటుంబం కోసం. 2023లో నెట్‌ఫ్లిక్స్ రూపొందించిన సిరీస్ ‘రానా నాయుడు’ ఎంత పెద్ద ఆదరణను పొందిందో తెలిసిందే. ఇప్పుడు దానికి కొనసాగింపుగా ‘రానా నాయుడు సీజన్2’ మన ముందుకు రానుంది. గతసారి కంటే కఠినమైన, చీకటి పొరలను కలిగిన అంశాలు ఇందులో ఉండబోతున్నాయి. ఈసారి ఫిక్సర్ కుటుంబం ఇబ్బందుల్లో పడుతుంది. సాధారణంగా తన క్లైంట్స్ కోసం సమస్యలను సాల్వ్ చేసే రానా నాయుడు ఈసారి తన కుటుంబం కోసం రంగంలోకి దిగుతాడు. కుటుంబం ప్రమాదంలో ఉన్నప్పుడు నియమ నిబంధనలకు సంబంధిచిన హద్దులను అతను దాటుతాడు. సీజన్1లో ప్రేక్షకులు రానా నాయుడు అనే అద్భుతమైన ప్రపంచంలోకి తీసుకెళ్లబడ్డారు. ధనవంతులు, దురాశపరులు చేసిన తప్పులను కప్పిపుచ్చే నైపుణ్యమున్న రానా నాయుడు, నేరాలను చెరిపేయగలడు, జీవితాలను తిరగ రాయగలడు, భయంకరమైన రహస్యాలను ఎవరికీ కనిపించకుండా దాచేయగలడు. ప్రపంచంలో ఎలాంటి పనినైనా చేయగల రానా, తన తండ్రిని మాత్రం ఎదుర్కొనలేడు. రానా నాయుడు తండ్రి నాగ నాయుడు కొడుక్కి దూరంగా ఉంటాడు. ఓ సందర్భంలో కొడుకు జీవితంలోకి నాగనాయుడు ప్రవేశించాల్సి వస్తుంది. ఎవరికీ తెలియని ఓ గతాన్ని మోసే టైం బాంబ్‌లాంటి వ్యక్తి నాగ నాయుడు. నాయుడు కుటుంబం ఏపనిని అసంపూర్తిగా చేయరు. ప్రమాదకరమైన వ్యక్తులు, గాయాలను భరిస్తున్నవారు. గతంలో జరిగిన తప్పులను ఎదుర్కొనటానికి సిద్ధంగా ఉంటారు.

సీజన్1 కంటే సీజన్2లో మరింత తీవ్రతరమైన పరిస్థితులు కనిపిస్తాయి. ఈసారి వారు ఎదుర్కొనబోయే ప్రమాదం వారి వ్యక్తిగతమైనది. పాత గాయాలకు పగ తీర్చుకోవాలని గతం కోరుకుంటుంది. రవుఫ్- రానాకు సమానమైన శత్రువు. తన పగను తీర్చుకోవటానికి ఎలాంటి పనినైనా చేయటానికి వెనుకాడు. రానా చిట్టచివరగా ఓ ప్రమాదకరమైన పనిని ఫిక్స్ చేయాలని భావిస్తాడు. ఆ ప్రయత్నంలో అతను చివరి వరకు చేరుకుంటాడు. అది విజయవంతమైతే అతని కుటుంబ భవిష్యత్తు బాగుంటుంది. అయితే రౌఫ్ రూపంలో అనుకోని తుపాన్ ఎదురవుతుంది. ఇద్దరి మధ్య యుద్ధం మొదలవుతుంది. సమయం పూర్తైపోతుంటుంది. దారులు మూసుకుపోతుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లను రానా అదుపులోకి తెచ్చుకోగలడా? లేక ఇబ్బంది పడతాడా? ఈ సీజన్2లో ఆకట్టుకునే యాక్షన్, హై ఓల్టేజీ ఫ్యామిలీ డ్రామా ఉండనుంది. కుట్ర, విమోచనం మధ్య ఉండే బావోద్వేగాలను ఈ సీజన్‌లో చూడొచ్చు.

**నెట్‌ఫ్లిక్స్ ఇండియా, సిరీస్ హెడ్, తాన్యా బామి మాట్లాడుతూ..** “రానా నాయుడు సీజన్1 వచ్చిన రెండేళ్లలోనే మరోసారి యాక్షన్ డ్రామా ఫ్రాంచైజీతో ప్రేక్షకుల ముందుకు రావటం చాల ఎగ్జయిటింగ్‌గా ఉంది. సెలబ్రిటీల సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే వ్యక్తిగా సీజన్లో రానా మనకు కనిపించారు. అయితేజ సీజన్ 2లో మాత్రం తన కోసం, తన కుటుంబం కోసం పోరాడాల్సి వస్తుంది. శత్రువులతో చేసే యుద్ధంలో తనకు దగ్గరైన వాళ్లను రక్షించుకోవటానికి అతను నియమాలను దాటాల్సి వస్తుంది. రానా తన కుటుంబం విషయంలో ఏదైనా జరిగితే అస్సలు ఊరుకోడు. ఈసారి కథనం మరింత ఆసక్తికరంగా, యాక్షన్‌తో కలగలిపి ఉంటుంది. అలాగే అర్జున్ రాంపాల్‌ను కూడా ఈ టీమ్‌లోకి స్వాగతిస్తున్నాం. రానా దగ్గుబాటి, వెంకటేష్ దగ్గుబాటి తమదైన హాస్యాన్ని, హైదరాబాద్ శైలిని ఈ సీజన్లోకి తీసుకొచ్చారు. ఇన్‌టెన్స్ సన్నివేశాల్లో రానా తనదైన పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకుంటారు. సుందర్ అరోన్, కరణ్ అన్షుమన్, సుపర్ణ్ వర్మ, అభయ్ చోప్రాలతో కలిసి సీజన్2ను ప్రేక్షకుల ముందుకు జూన్13న తీసుకు రావటానికి ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాం” అన్నారు.

**కరణ్ అన్షుమన్ మాట్లాడుతూ..** “రానా నాయుడు సీజన్2, సీజన్1 కంటే పెద్దది. ఇన్‌టెన్స్ కూడా ఎక్కువగా ఉంటుంది. ఎమోషన్స్ ఇంకా ఎక్కువగా ఉంటాయి. రానా, నాగ ఇంకా తల పడుతూనే ఉంటారు. వీరిద్దరూ తన గతంతో, అందులో చేసిన తప్పుల కారణంగా ఇబ్బందులు పడి ధృడంగా మారినవారు. ప్రేమ, కుట్ర అనే రెండు అంశాల మధ్య ఉండే సన్నని గీత కనిపించకుండా పోనుంది. పరిస్థితులు ఇప్పటికే గందరగోళంగా ఉన్నాయనుకుంటే అర్జున్ రాంపాల్ రాకతో ఇవి ఇంకా కఠినంగా మారుతాయి. ఏదైమైనా తన కుటుంబాన్ని కాపాడుకోవాలనేదే అతని లక్ష్యంగా ఉంటుంది” అన్నారు.

**నిర్మాత సుందర్ అరోన్ మాట్లాడుతూ..** “రానా నాయుడు వంటి గమ్మత్తైన, హై ఓల్టేజ్ ప్రపంచంలోకి మళ్లీ రావటం అనేది ఎంతో ఎగ్జయిటింగ్‌గా ఉంది. సీజన్1కు వచ్చిన అద్భుతమైన స్పందన ప్రతీ కోణంలో సీజన్2కి శక్తినిచ్చింది. ఈ సీజన్‌లో గుండె బరువెక్కే భావోద్వేగాలతో పాటు, ఎన్నో మలుపులు తిరిగే డ్రామా కూడా ఉంటుంది. ఇవన్నీ బాంబ్‌లాగా, ముట్టుకుంటే పేలిపోయేలాంటి కథనంతో సీజన్2 ఉంటుంది. గొప్ప నటీనటులు, సాంకేతిక నిపుణులు కలయికతో సీజన్2ను ప్రేక్షకులను అందించటం ఎంతో గర్వంగా ఉంది. ఎంతో తీవ్రంగా ఉంటుందో, అంతే భావోద్వేంగానూ ఈసీజన్ ఉంటుంది” అన్నారు.

కరణ్ అన్షుమన్ క్రియేట్ చేసి దర్శకత్వం వహించటంతో పాటు సుపర్ణ్ వర్మ, అభయ్ చోప్రాలతో కలిసి తెరకెక్కించారు. సుందర్ అరోన్, లోకో మోటివ్ గ్లోబల్ నిర్మాణంలో రూపొందింది. సీజన్1 ఎలాగైతే ప్రేక్షకులను ఆకట్టుకుందో, అదే విధంగా రానా నాయుడు సీజన్2 డబుల్ డ్రామా, డబుల్ ఎమోషన్స్, ఇన్‌టెన్స్ సన్నివేశాలతో ప్రేక్షకులను మరింత లోతుగా ఆలోచింప చేస్తాయి.

జూన్ 13న రానా నాయుడు సీజన్2 స్ట్రీమింగ్ కేవలం నెట్‌ఫ్లిక్స్‌లో మాత్రమే

**నెట్‌ఫ్లిక్స్ గురించి...** నెట్‌ఫ్లిక్స్ ప్రపంచంలోని అగ్రశ్రేణి వినోద ప్లాట్‌ఫార్మ్‌లో ఒకటి. ఇది 190 కంటే ఎక్కువ దేశాల్లో 300 మిలియన్లకుపైగా చెల్లింపు సభ్యత్వాలను కలిగి ఉంది. సబ్‌స్క్రైబర్స్ వివిధ భాషల్లో రూపొందిన టీవీ సిరీస్‌లు, సినిమాలు, గేమ్స్‌ను ఎంజాయ్ చేస్తూ ఉంటారు. వీక్షకులు తమకు నచ్చినట్లు చూసేందుకు, మధ్యలో ఆపేందుకు లేదా మళ్లీ కొనసాగించేందుకు కావాల్సినంత స్వేచ్ఛ ఉంది.




# అందాల రాక్షసి

## జూన్ 13న గ్రాండ్ రీ-రిలీజ్

ప్రేక్షకుల మనసుల్ని గెలిచిన కల్ట్ క్లాసిక్ హిట్ 'అందాల రాక్షసి' మరోసారి అలరించడానికి సిద్ధమైంది. ఈ ఎవర్ గ్రీన్ లవ్ స్టోరీ జూన్ 13న రీరిలీజ్ కాబోతోంది. నవీన్ చంద్ర, రాహుల్ రవీంద్రన్, లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహించారు. వారాహి చలనచిత్రం బ్యానర్‌పై సాయి కొర్రపాటి, ఎస్.ఎస్. రాజమౌళి నిర్మించిన ఈ చిత్రం ఆగస్టు 10, 2012 న విడుదలై ఘన విజయాన్ని సాధించింది.

భిన్నమైన ప్రేమ కథ, లోతైన భావోద్వేగాలతో ప్రేక్షకుల మనసులో నిలిచిపోయేలా ఈ సినిమా అద్భుతంగా తెరకెక్కించారు దర్శకుడు హను రాఘవపూడి. రథన్ మ్యూజిక్ ఎవర్ గ్రీన్‌గా నిలిచింది. ఇందులో పాటలన్నీ సూపర్ హిట్‌గా ఆకట్టుకున్నాయి. ఈ సినిమాకు కల్ట్ ఫాలోయింగ్ ఉంది. ఇప్పుడీ మ్యాజిక్ మళ్లీ బిగ్‌స్క్రీన్‌పై ఎక్స్‌పీరియన్స్ చేయడానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సైయారా టీజర్ విడుదల




యష్‌రాజ్ ఫిల్మ్స్ (YRF) నిర్మాణంలో మోహిత్ సూరి తెరకెక్కించిన చిత్రం 'సైయారా'. YRF బ్యానర్ నుంచి వచ్చే ప్రేమ కథా చిత్రాలకు ఉండే ఫాలోయింగ్, క్రేజ్ అందరికీ తెలిసిందే. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగానే ఈ 'సైయారా' చిత్రాన్ని రూపొందించారు. అహాన్ పాండేను హిందీ చిత్ర పరిశ్రమకు ఈ చిత్రంతోనే హీరోగా పరిచయం చేయనున్నారు.

ఈ క్రమంలో అహాన్ పాండే, అనీత్ జంట ఎలా ఉండబోతోంది? అసలు వారిద్దరి ప్రపంచం ఎలా ఉంటుందో తెలియజేసేందుకు టీజర్‌ను విడుదల చేశారు. ఇంటెన్స్ లవ్ స్టోరీగా రాబోతోన్న ఈ 'సైయారా' టీజర్‌ను రిలీజ్ చేశారు. సైయారా చిత్రాన్ని కంపెనీ CEO అక్షయ్ విధాని నిర్మించారు. ఇక ఈ మూవీ టీజర్‌ను గమనిస్తే.. ఇదొక ఇంటెన్స్ లవ్ డ్రామా అని అర్థం అవుతోంది. నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా ఈ ప్రేమ కథను అంతే అందంగా తెరకెక్కించారు.

హీరో హీరోయిన్ల పరిచయం, ప్రేమ, బ్రేకప్ వంటి సీన్లతో టీజర్‌ను అందంగా మలిచారు. ఇద్దరి నటన ఈ టీజర్‌కు ప్రత్యేక ఆకర్షణ అని చెప్పుకోవచ్చు. ఇక విజువల్స్, మ్యూజిక్ ఈ చిత్రానికి మేజర్ అస్సెట్ కానున్నాయి. సైయారా అంటే ఆకాశంలోని ఒంటరి తార అని టీజర్ చూస్తే అర్థం తెలుస్తోంది.

50 సంవత్సరాల YRF చరిత్రలో ఎన్నో కల్ట్ రొమాంటిక్, ప్రేమ కథా చిత్రాలను అందించారు. ఇక మోహిత్ సూరి సైతం ఇది వరకు ఆషికి 2, మలంగ్, ఏక్ విలన్ వంటి అద్భుతమైన రొమాంటిక్ చిత్రాలకు కూడా దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. ఈ 'సైయారా' జూలై 18, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



# మేఘాలు చెప్పిన ప్రేమ కథ టీజర్ లాంచ్

**మేఘాలు చెప్పిన ప్రేమ కథ చాలా నిజాయితీగా తీసిన ఫీల్ గుడ్ ఎంటర్ టైనర్. తప్పకుండా అందరికీ నచ్చుతుంది: టీజర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ విపిన్ & టీం. యంగ్ హీరో నరేష్ అగస్త్య అప్ కమింగ్ మూవీ మేఘాలు చెప్పిన ప్రేమ కథతో అందరినీ ఆకర్షించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ చిత్రం సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యాన ర్‌పై ఉమాదేవి కోట నిర్మిస్తున్నారు. విపిన్ దర్శకత్వం వహించిన కంటెంట్-రిచ్ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా ఇది. ఫస్ట్-లుక్ పోస్టర్‌తో పాజిటివ్ బజ్ క్రియేట్ చేసిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు టీజర్‌ను లాంచ్ చేశారు.**

ఈ కథ ఒక ప్రతిభావంతమైన సంగీతకారుడి చుట్టూ తిరుగుతుంది. అతడు ఒక గొప్ప ఆల్బమ్‌కి స్ఫూర్తి పొందేందుకు ప్రశాంతమైన పర్వతప్రాంతానికి వెళ్తాడు. అక్కడ ఓ అమ్మాయిని కలుస్తాడు. ఈ ఇద్దరి జర్నీ హృదయానికి హత్తుకునే బంధాన్ని తెరపై ఆవిష్కరిస్తాయి. టీజర్ చివర్లో హీరో లేచిపోయిన జంటని చూశావా అని హీరోయిన్‌ని సరదాగా అడిగే సన్నివేశం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

నరేష్ అగస్త్య తన పాత్రలో చక్కగా ఒదిగిపోయారు. రబియా ఖతూన్ లైవ్లీగా కనిపించింది రాధికా శరత్‌కుమార్ కథకు బలాన్నీ, వాల్యూని జోడించుతుంది. దర్శకుడు విపిన్ ఒక అందమైన ప్రేమకథను ఎంచుకున్నారు, అద్భుతమైన పర్వతప్రాంతంలోని నేపథ్యంలో సాగుతుంది, అక్కడ సంగీతం ఒక కీలకమైన పాత్రను పోషిస్తుంది. సినిమాటోగ్రాఫర్ మోహన కృష్ణ సహజ సౌందర్యాన్ని అద్భుతంగా చిత్రీకరించారు. సంగీత దర్శకుడు జస్టిన్ ప్రభాకరణ్ మ్యూజిక్ మ్యాజికల్ గా వుంది. డైలాగ్స్ కట్టిపడేస్తున్నాయి. ఆర్ట్ డైరెక్టర్‌గా తొటా తరణి, ఎడిటర్‌గా మార్తాండ్ కె. వెంకటేష్ అద్భుతమైన వర్క్ అందించారు. టీజర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఈ చిత్రం గ్రాండ్ థియేట్రికల్ విడుదల కోసం ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచింది.



**టీజర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ విపిన్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ఇది చాలా క్లీన్ ఎంటర్టైనర్. చూసినప్పుడు మంచి ఫీలింగ్ వస్తుంది. మా సినిమాలో ప్రిన్స్ రామవర్మ గారినే పెద్ద సంగీత విద్వాంసులు, ట్రావెల్ కోర్ వారసులు ఒక ఇంపార్టెంట్ గెస్ట్ రోల్ చేశారు. ఆయన రాచరికాన్ని అన్నిటిని త్యాగం చేసి మంగళంపల్లివారి దగ్గర 18 సంవత్సరాలు సంగీత సాధన చేశారు. అలాంటి స్పెషల్ పర్సన్ మన సినిమాలో పాడారు. అలాగే నటించారు. ఇందులో ఒక పాట ఉంది. అందులో మ్యూజిక్ ఇన్స్ట్రుమెంట్స్ యూజ్ చేయలేదు. కేవలం నేచురల్ వాయిసెస్ మాత్రమే వాడడం జరిగింది. అది చాలా అరుదైన పాటగా నిలుస్తుందని భావిస్తున్నాను. వాల్పరై అనే బ్యూటిఫుల్ లొకేషన్లో జరిగే బ్యూటిఫుల్ కథ ఇది. మీ అందరికీ నచ్చుతుందని నమ్మకం ఉంది'అన్నారు

**మ్యూజిక్ డైరెక్టర్ జస్టిన్ ప్రభాకర్ మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం. మా నిర్మాత దర్శకులకు థాంక్యూ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. సినిమా నాకు చాలా నచ్చింది. మీ అందరికి కూడా నచ్చుతుంది. పాటలు చాలా చక్కగా వచ్చాయి. త్వరలోనే రిలీజ్ చేస్తాం. ఇందులో అన్ని నేచురల్ వినిపించే సౌండ్స్‌తో ఒక పాటను చేశాం. తప్పకుండా ఆ పాట మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు

**డిఓపి మోహన్ కృష్ణ మాట్లాడుతూ..** అందరికి నమస్కారం. సినిమాని చాలా బాగా సూట్ చేసాం. మీరందరూ చూసి ఎంజాయ్ చేయండి' అన్నారు.

**నిర్మాత ఉమాదేవి మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. చిన్నప్పుడు నుంచి నాకు కథలు రాయడం ఇష్టం పత్రికలకి కథలు రాసి బహుమతులు కూడా అందుకున్నాను. చదువు, ఆ తర్వాత పెళ్లితో జీవితంలో స్థిరపడిపోయాను. అయితే ఈ కథలు రాయడంపై పాషన్ అలానే కొనసాగింది. ఇంట్లో వాళ్ళ సపోర్ట్‌తో ఈ బ్యానర్‌ని స్థాపించాను. నా జీవితంలో కే విశ్వనాథ్ గారి, సిరివెన్నెల సీతారామశాస్త్రిగారిని కలవడం ఓ భాగ్యం. ఈ ప్రయాణంలో వారి దగ్గర చాలా నేర్చుకున్నాను. మంచి సినిమా తీయాలని ఈ ప్రొడక్షన్ హౌస్ స్థాపించాను. కనీసం ఒక ఐదు సినిమాలు, ప్రతి సినిమాలో కళ ని కనెక్ట్ చేయాలనేది నా ఆశ. అందుకే ఈ సినిమాని మొదట మ్యూజిక్ కి ఇంపార్టెన్స్ ఇచ్చేలాగా తీయడం జరిగింది. ఈ సినిమాని సిరివెన్నెల సీతారామశాస్త్రి గారికి అంకితం చేస్తున్నాను. కోయంబత్తూర్ లో ఒక హిల్ స్టేషన్లో ఈ సినిమాని చిత్రీకరించడం జరిగింది. ఇప్పటి వరకూ అక్కడ ఎవరూ షూట్ చేయలేదు. ఈ సినిమాలో నా ఫస్ట్ హీరో మ్యూజిక్ డైరెక్టర్ జస్టిన్ ప్రభాకర్. ఆయన మ్యూజిక్ లేకపోతే ఈ కథ లేదు. ఈ సినిమాకి సెకండ్ హీరో మోహన్ కృష్ణగారు. అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఈ సినిమాకి మరో మూడో హీరో నరేష్ అగస్త్య. ఆయన అద్భుతమైన పెర్ఫార్మర్. రబియా ఖాతూన్ ఈ సినిమాకి నాలుగో హీరో. అద్భుతంగా పెర్ఫామ్ చేసింది. హీరోకి ఎలాంటి ప్రాధాన్యత ఉంటుందో ఆమె క్యారెక్టర్ కూడా అంతే ప్రాధాన్యత ఉంటుంది. రాధిక శరత్‌కుమార్, తనికెళ్ల భరణి, వెంకటేష్ కాకుమాను అందరూ అద్భుతంగా పెర్ఫాం చేశారు. పబ్లిక్ రొమాన్స్, బ్లడ్, ఫౌల్ లాంగ్వేజ్ ఈ మూడు లేకుండా సినిమా తీస్తేనే ఈ అవకాశం ఉంటుందని డైరెక్టర్ గారికి ముందే చెప్పాను. ఆయన అలానే సినిమాని చాలా ఆహ్లాదకరంగా తీశారు. సినిమా తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది' అన్నారు.



TEASER OUT NOW
Sunethra Entertainment Pvt. Ltd.
A JUSTIN PRABHAKARAN Musical
మేఘాలు చెప్పిన ప్రేమకథ
A FILM BY VIPIN PRODUCED BY UMA DEVI KOTA
DOP MOHANA KRISHNA ART THOTA THARANI EDITOR MARTHAND K VENKATESH
CO-DIRECTOR A.V. RATNAM (BUJJI) CHIEF ASSOCIATE PRRANEETH BATTU PROUCTION EXECUTIVE GANGADHAR REDDY PRO VAMSI SHEKAR
ADITYA MUSIC
design dhaniAELAY

# ఘాటి జూలై 11న థియేట్రికల్ రిలీజ్



క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఘాటి' గ్లింప్స్‌లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్‌లో అందరినీ ఆశ్చర్య పరిచారు. అనుష్క పుట్టినరోజున విడుదలైన గ్లింప్స్ అద్భుతమైన స్పందన వచ్చింది. దీని తర్వాత, తమిళ స్టార్ విక్రమ్‌ప్రభు ఇంటెన్స్ అవతార్‌లో కని పించిన క్యారెక్టర్ గ్లింప్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇది సినిమాపై ఉన్న బజ్‌ను మరింత పెంచింది. ఘాటిని **UV** క్రియేషన్స్ సమర్పిస్తుంది. రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మిస్తారు.

మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ అప్‌డేట్ ఇచ్చారు. ఘాటి జూలై 11న రిలీజ్ కానుంది. మేకర్స్ త్వరలో ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేయనున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అనుష్క, విక్రమ్ ప్రభు నది గుండా సంచులు మోసుకుంటూ వెళుతున్న విజువల్స్ ఇంటెన్స్ జర్నీని సూచిస్తున్నాయి. 'ఘాటి' అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ సక్సెస్ ఫుల్ మూవీ 'వేదం' తర్వాత కలిసిన చేస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్. అనుష్క, **UV** క్రియేషన్స్‌తో నాలుగోసారి కలిసి వర్క్ చేయడం మరో విశేషం.

ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తున్నారు. మనోజ్ రెడ్డి కాటసాని సినిమాటోగ్రఫీని అందిస్తుండగా, నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా, చాణక్య రెడ్డి తూరుపు, వెంకట్ ఎన్ స్వామి ఎడిటర్. సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారు. ఈ చిత్రం హై బడ్జెట్‌తో, అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది. ఘాటి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో సహా పలు భాషల్లో విడుదల కానుంది.

# స్వయంభు నుంచి మ్యాసీవ్ ఎపిక్ పోస్టర్ రిలీజ్



**యూనిక్ స్టార్ నిఖిల్ 'కార్తికేయ 2' పాన్ ఇండియా స్థాయి విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. ఇప్పుడు మరో పాన్ ఇండియా వెంచర్ 'స్వయంభు'తో వస్తున్నాడు, ఇది అతని 20వ మైల్ స్టోన్ మూవీ. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ గ్రాండ్-స్కేల్ హిస్టారిక్ యాక్షన్ ఎపిక్ మూవీ ప్రస్తుతం నిర్మాణంలో వుంది. ఈ చిత్రంలో నిఖిల్ మునుపెన్నడూ చూడని అవతార్ లో ఒక లెజెండరీ యోధునిగా కనిపిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ని టాప్ ప్రొడక్షన్ వాల్యూస్ తో పాన్-ఇండియా విజన్‌తో రూపొందిస్తున్నారు.**

స్వయంభు టీం నిఖిల్ పుట్టినరోజున పవర్ ఫుల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. నిఖిల్, సంయుక్త యుద్ధ నేపథ్యంలో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. నిఖిల్ యుద్ధం మధ్యలో కత్తి పట్టుకుని యోధుడిలా పవర్‌ఫుల్‌గా కనిపించారు. అతని పక్కన, సంయుక్త విల్లు బాణంతో నిలబడి టార్గెట్‌ని చేరుకున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది. ఈ పోస్టర్ సినిమా గ్రాండ్ స్కేల్‌ని ప్రజెంట్ చేస్తోంది. బ్యాక్ డ్రాప్‌లో సెంగోల్ చాలా ఆసక్తికరంగా వుంది.

సెంగోల్ శక్తి, ధర్మానికి చిహ్నం. ప్రాచీన రాజ్యాల నుండి భారతదేశ స్వాతంత్ర్యం వరకు, సెంగోల్ ఎంతో ప్రాముఖ్యత వుంది. మన ప్రాచీన చరిత్ర ప్రకారం, శ్రీ రాముడు సెంగోల్‌ను నీతిమంతమైన పాలనకు చిహ్నంగా అందుకున్నారు, ఇది న్యాయమైన నాయకత్వానికి ఉదాహరణగా నిలిచింది.

ఇటీవల, ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారతదేశ గొప్ప వారసత్వానికి నివాళులర్పిస్తూ కొత్త పార్లమెంట్ భవనంలోని స్పీకర్ సీటు దగ్గర సెంగోల్‌ను ప్రతిష్టించారు. ఇప్పుడు, స్వయంభు ఈ శక్తివంతమైన నేపథ్యాల చుట్టూ అద్భుతమైన కథతో వస్తోంది. రాబోయే టీజర్ ఈ ఎక్సయిటింగ్ వరల్డ్‌ని మరింత రివిల్ చేయనుంది.

నభా నటేష్ ఈ చిత్రంలో మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందించగా, కెకె సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

# అక్టోబర్ 17న తెలుసు కదా

**స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ డ్రామా 'తెలుసు కదా'తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్ , టిజి కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ వేగంగా సాగుతోంది. సిద్ధు జొన్నలగడ్డ సరసన రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు.**

మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. అక్టోబర్ 17, 2025న సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ ప్రీ దీపావళి ధమాకాతో దీపావళి మరింత సందడిగా మారబోతోంది. ఈ చిత్రం హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్‌ని అందించబోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్ విజువల్ ఫీస్ట్ లా వుంది. ప్రేక్షకులను తెలుసు కదా వరల్డ్‌లోకి తీసుకెళ్ళింది. అనౌన్స్ మెంట్ వీడియో కూడా ఆసక్తికరంగా వుంది. హీరో ఇద్దరు హీరోయిన్స్ మధ్య చిక్కుకునే కాన్ఫ్లిక్ట్ ని ప్రజెంట్ చేస్తోంది.



దర్శకురాలు నీరజ కోన తన మొదటి చిత్రంతో తెలుగు సినిమాకు ఒక కొత్త వాయిస్‌ని అందిస్తున్నారు. ఇది మనసుని తాకేలా, ఊహించని మలుపులతో నిండిన కథగా వుండబోతోంది. న్యూ జనరేషన్ నిర్మాత కృతి ప్రసాద్ ఈ చిత్రం కథా చర్చల నుంచే డైరెక్టర్ తో దగ్గరగా కలిసి పనిచేశారు. స్క్రిప్ట్ నుండి మౌంటింగ్, ఎగ్జిక్యూషన్ దాకా ప్రతి దశలో కొలాబరేట్ అయ్యారు.

సిద్ధు జొన్నలగడ్డ తన సిగ్నేచర్ స్క్రీన్ ప్రజెన్స్, ఎనర్జీతో న్యూ ఏజ్ హీరోగా, ప్రేక్షకులకు దగ్గరగా ఉండేలా, జీవంతో నిండిన పాత్రలో ఆకట్టుకోనున్నారు.

ఈ చిత్రంలో వైవా హర్ష కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అనుభవజ్ఞులైన టెక్నికల్ టీం పనిచేస్తోంది. సినిమాటోగ్రఫీని జ్ఞాన శేఖర్ బాబా నిర్వహిస్తున్నారు, స్టార్ కంపోజర్ థమన్ ఎస్. సంగీతం సమకూర్చారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్ నవీన్ నూలి ఎడిటర్. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా, శీతల్ శర్మ కాస్ట్యూమ్ డిజైనర్‌గా పని చేస్తున్నారు.


people MEDIA FACTORY
STAR BOY
SIDDU JONNALAGADDA
SRINIDHI SHETTY
RAASHII KHANNA
తెలుసు కదా
Love u 2
NEERRAJA KONA
TG VISHWA PRASAD
KRITHI PRASAD
OCTOBER 17
IN CINEMAS WORLDWIDE
A THAMAN S MUSCIAL
VIVEK KUCHIBHOTLA GNANA SHEKAR V.S NAVIN NOOLI AVINASH KOLLA
MEGHA SYAM PATHADA SUJITH KUMAR KOLLI S.VENKATARATHNAM(VENKAT) SIVARAMAKRISHNA SUKUMAR KINNERA
BHARADWAJ MUPPALA HARIKRISHNA SHEETAL SHARMA LANKA SANTHOSHI VAMSI SHEKAR STILLSRAJU
JAGAN SETTY (B.F.A) DECCAN DREAMS (DI & VFX) NXTGEN
తెలుగు தமிழ் ಕನ್ನಡ
NETFLIX

# మాస్ మహారాజా రవితేజ సినిమా గ్రాండ్‌గా లాంచ్

## 2026 సంక్రాంతికి థియేటర్లలో రిలీజ్




**ఎలక్ట్రిక్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎఫర్ట్ లెస్ యాక్టింగ్, అద్భుతమైన కామిక్ టైమింగ్‌తో అలరించే మాస్ మహారాజా రవితేజ, ఫ్యామిలీ ఎంటర్టైనర్ల మాస్టర్, దర్శకుడు కిషోర్ తిరుమలతో కలిసి RT76 ప్రాజెక్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. క్వాలిటీ, హై ఎంటర్ టైన్మెంట్ వాల్యూస్‌తో సినిమాలని అందించడంలో పాపులరైన ప్రతిష్టాత్మక SLV సినిమాస్ బ్యానర్‌పై సక్సెస్ ఫుల్ నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. క్రేజీ కాంబినేషన్‌లో రాబోయే ఈ చిత్రం ముహూర్తపు వేడుకతో ఘనంగా ప్రారంభమైంది.**

దర్శకుడు కిషోర్ తిరుమల, రవితేజ సిగ్నేచర్ స్టయిల్, కామెడీతో కూడిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌ని రాశారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే ఈ కథలో రవితేజ తనదైన ఎనర్జీతో అలరించనున్నారు.

**అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ వెరీ స్టైలిష్ అవతార్‌లో, డిజైనర్ సూట్ ధరించి కనిపిస్తున్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ సీటులో హాయిగా కూర్చున్న అతను, ముందు సీటుపై ఒక కాలు క్యాజువల్‌గా ఆనించి, ఒక చేతిలో వైన్ బాటిల్, మరో చేతిలో పుస్తకంతో కనిపించడం అదిరిపోయింది. ఇది ఇప్పటివరకు రవితేజ మోస్ట్ స్టైలిష్ లుక్‌ను సూచిస్తుంది. అతను పట్టుకున్న పుస్తకంలో "సీ ఇట్ & సే ఇట్" స్పానిష్‌లో ఉంది, ఇది అతని పాత్రపై ఆసక్తిని పెంచుతోంది.**

ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. బ్లాక్‌బస్టర్ ధమాకా కోసం చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను అందించిన తర్వాత భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి రవితేజతో మళ్ళీ వర్క్ చేస్తున్నారు. ప్రసాద్ మూరెళ్ల డీవోపీగా పని చేస్తున్నారు. అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ చేస్తున్నారు. AS ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్.

**RT76** రెగ్యులర్ షూటింగ్ జూన్ 16 నుండి హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. ఈ చిత్రం 2026 సంక్రాంతికి థియేటర్లలో రిలీజ్ కానుంది.

**తారాగణం:** రవితేజ

**సాంకేతిక సిబ్బంది:** రచన, దర్శకత్వం: కిషోర్ తిరుమల, **నిర్మాత:** సుధాకర్ చెరుకూరి, **బ్యానర్:** SLV సినిమాస్, **డీవోపీ:** ప్రసాద్ మూరెళ్ల, **సంగీతం:** భీమ్స్ సిసిరోలియో, **ఎడిటర్:** శ్రీకర్ ప్రసాద్, **ప్రొడక్షన్ డిజైనర్:** ఏఎస్ ప్రకాష్, **ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:** విజయ్ కుమార్ చాగంటి, **మేకప్ చీఫ్:** ఐ శ్రీనివాస్ రాజు, **పీఆర్వో:** వంశీ-శేఖర్, **మార్కెటింగ్:** ఫస్ట్ షో



**కోలీవుడ్ సహా తెలుగులో కూడా మంచి ఆదరణ ఉన్న తమిళ్ హీరోస్‌లో విలక్షణ నటుడు సూర్య కూడా ఒకరు. మరి సూర్య హీరోగా నటించిన రీసెంట్ చిత్రం రెట్రో ఓటిటిలోకి వచ్చి కూడా అదరగొడుతుంది. ఇక ఈ సినిమా వచ్చిన నెల లోపే తన కొత్త చిత్రాన్ని మన టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరితో అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఒక కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లా ఈ చిత్రాన్ని మేకర్స్ ప్లాన్ చేస్తుండగా లేటెస్ట్‌గా ఓ పిక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది హీరో సూర్య నిర్మాత నాగవంశీ అలాగే దర్శకుడు వెంకీ అట్లూరి కలిసి పళని మురుగన్ ఆలయ సన్నిధిలో కనిపించారు. షూటింగ్ ముందు ఆశీస్సులు తీసుకున్నట్టుగా తెలిపారు. ఇక ఫుల్ ఫ్లెడ్జ్ షూటింగ్‌ని జూన్ 9 నుంచి స్టార్ట్ చేస్తున్నట్టుగా కూడా కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ చిత్రానికి కూడా జీవి ప్రకాష్ సంగీతం అందిస్తుండగా మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తుంది.**

# అంగరంగ వైభవంగా సూపర్‌స్టార్ కృష్ణ అవార్డ్స్




ఎఫ్‌టీపీసి ఇండియా మరియు తెలుగు సినిమా వేదిక సంస్థలు దివంగత సూపర్ స్టార్ కృష్ణ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని సూపర్‌స్టార్ కృష్ణ సూపర్ అవార్డ్స్ - 2025 పేరిట పలు రాష్ట్రాలకు చెందిన సినీ ప్రముఖులతో పాటు సామాజిక సేవా రంగాలకు చెందిన నిష్ణాతులను సత్కరించారు. ప్రముఖ నటులు మురళి మోహన్, ప్రభుత్వ చీఫ్ విప్ రామచంద్రులు నాయక్, ఘజల్ శ్రీనివాస్, దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న, ప్రముఖులు పాతూరి నాగభూషణం, ధర్మ ప్రచారక్‌లు ముఖ్య అతిధులుగా విచ్చేసి సీనియర్ సినీ ప్రముఖులు సాంబశివరావు, ఎన్‌వీ సుబ్బరాజు, కళారత్న ఎస్‌వీ రామారావు, మాధవరావు, దివంగత బిఏ రాజు(వారి కుమారుడు శివకుమార్), సురేష్ కొండేటి, శుభోదయం సుబ్బారావు,రాయప్రోలు శ్రీనివాస్, మేడికొండ శ్రీనివాస్ చౌదరి,పద్మాలయ శర్మ, దాట్ల వాసు వర్మ మరియు ప్రముఖ విద్య వైద్య సేవారంగాలకు చెందిన నిష్ణాతులను సత్కరించారు

**ఈ సందర్భంగా మురళి మోహన్ మాట్లాడుతూ..** సూపర్‌స్టార్ కృష్ణగారు నిజంగానే దేవుడని, ఎంతమంది నిర్మాతలను సాంకేతిక నిపులణి పరిశ్రమలో నిలబెట్టారో తాము స్వయంగా చూశామని, అలాగే ప్రతి సంవత్సరం ఎక్కువ చిత్రాలలో నటిస్తూ కళాకారులకు, కార్మికులకు అత్యధికంగా ఉపాధి కల్పించిన సూపర్‌స్టార్ ఆయనని కొనియాడారు.ఆయన్ని గుర్తించుకొని ఇంతమందిని సన్మానించే కార్యక్రమాన్ని చేపట్టిన చైతన్య జంగా, పాకలపాటి విజయ్‌వర్మలు అభినందనీయులని పేర్కొన్నారు.

**సంస్థ అధ్యక్షులు చైతన్య జంగా మాట్లాడుతూ..** గతంలో ఎన్‌టీఆర్, ఏఎన్ఆర్, కృష్ణంరాజుగార్ల పేరిట అవార్డులు ఇచ్చిన తాము రియల్ సూపర్‌స్టార్ కృష్ణగారి పేరిట సినీ రంగంతో పాటు వివిధ రంగాలకు చెందిన 12 రాష్ట్రాల ప్రముఖులను సత్కరించడాన్ని గర్వంగా ఫీల్ అవుతున్నామని అన్నారు. ప్రధాన కార్యదర్శి విజయ్‌వర్మ పాకలపాటి మాట్లాడుతూ కృష్ణగారితో పనిచేసిన నిర్మాత, దర్శకులు, సాంకేతిక నిపుణులతోపాటు కృష్ణగారి అభిమానులను కూడా పిలిపించి సూపర్‌స్టార్ సూపర్ అవార్డులు అందించామని, దివంగత సినీ ప్రముఖుల పేరిట తాము చేసే ఇటువంటి కార్యక్రమాల ద్వారా వారు చిత్రపరిశ్రమకు చేసిన సేవలను నేటితరం వారు తెలుసుకుంటారని తద్వారా వీరు పదిమందికి సహాయం అందించే బాధ్యత తీసుకుంటారన్న స్వార్ధమే మరిన్ని కార్యక్రమాల నిర్వహణకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. కృష్ణగారి డేరింగ్ అండ్ డాషింగ్‌ని పాతూరి నాగభూషణం, ఘజల్ శ్రీనివాస్, వీరశంకర్, ధర్మప్రచారక్‌లు నెమరు వేసుకున్నారు.


Mass Maharaaj
#Rt
76
Sankranthi
26
see it & say it in SPANISH
Kishore Tirumala
Sudhakar Cherukuri
PADMASRI ADS

# లక్ష్మీ నరసింహా రీరిలీజ్‌లో కొత్తగా యాడ్ చేసిన మందేసినోడు సాంగ్

గాడ్ అఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హిట్ 'లక్ష్మీ నరసింహా' మరోసారి థియేటర్స్‌లో అలరించడానికి సిద్ధమైంది. జయంత్ సి.పరాన్జీ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ నిర్మించిన ఈ చిత్రం 2004లో విడుదలైన ఘన విజయాన్ని అందుకుంది. ఈ చిత్రాన్ని 4కె వెర్షన్‌లో జూన్ 8న థియేటర్స్‌లో వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రీ-రిలీజ్ చేస్తున్నారు. రీరిలీజ్ వెర్షన్‌లో కొత్త పాట యాడ్ చేశారు. 'మందేసినోడు' అంటూ సాగే పాటని భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేశారు. స్వరాగ్ కీర్తన్ హై ఎనర్జీతో పాడిన ఈ సాంగ్‌కి ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ లిరిక్స్ అందించారు. రీరిలీజ్ ప్రెస్‌మీట్‌లో ఈ సాంగ్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు.



**ప్రెస్‌మీట్‌లో నిర్మాత బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ఈ సినిమా రీరిలీజ్‌ని లైఫ్‌లో మర్చిపోలేను. 21 ఏళ్ల తర్వాత 'లక్ష్మీ నరసింహా' సినిమాని రీరిలీజ్ చేస్తున్నానంటే నందమూరి అభిమానులకు ఏదో ఒక స్పెషల్, సర్ప్రైజ్ ఇవ్వాలి. ఎలాంటి సర్‌ప్రైజ్ అని ఆలోచన వచ్చినప్పుడు.. ఈ సినిమా కోసం రెండు సాంగ్స్ చేశాం. ఒక సాంగ్‌ని షూట్ చేసాంగాని సినిమాలో లేదు. ఆ సాంగ్‌ని ఎలాగైనా రిరిలీజ్‌లో యాడ్ చేయాలి అని ఆలోచన వచ్చింది. ప్రసాద్ ల్యాబ్స్‌లో నెగిటివ్ దొరికింది. కానీ సౌండ్ దొరకలేదు సౌండ్ లేదు. ఓన్లీ పిక్చర్ ఉంది. ఇందులో కొత్త సాంగ్ ఉంది. 4kలో చాలా కష్టపడి మౌనికరెడ్డి, అభిలాష్ రెడ్డిగారు, వంశీ రెడీ చేశారు. అందరికీ థాంక్ యూ' అన్నారు.

**డైరెక్టర్ జయంత్ సి.పరాన్జీ మాట్లాడుతూ..** అందరికి నమస్కారం. సురేష్ గారికి థాంక్యూ. ఇలాంటి కొత్త ఐడియాలన్నీ సురేష్ గారికి వస్తాయి. ఆడియోలేని ఈ సాంగ్‌కి ఏదైనా చేద్దామని ఆయన అన్నప్పుడు నేను ఇంపాజిబుల్ అని చెప్పాను. ఆయన, చంద్రబోస్, భీమ్స్ కలిసి ఈ అద్భుతం చేశారు. నిజంగా వారికి హ్యాట్సాఫ్ చెబుతున్నాను. జై బాలయ్య' అన్నారు.

**చంద్రబోస్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. భీమ్స్ కష్ట పడుతూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ వచ్చాడు. నేను మొదట ఆ పాట చూడగానే అసాధ్యమనిపించింది. కానీ ఇలాంటి అసాధ్యాన్ని చేస్తే మనం ఒక చరిత్రగా చెప్పుకోవచ్చు. తాళం లయ టెంపోని డీకోడ్ చేసుకుంటూ వచ్చాను. నేను అలా రాసిన పాటకి ఒక్క అక్షరం కూడా మార్చకుండా ట్యూన్ చేసి అద్భుతంగా పాటని కంపోజ్ చేశాడు భీమ్స్. ఈ పాటని బాలయ్య బాబు అభిమానులు అందరికి అంకితం ఇస్తున్నాం' అన్నారు.

**భీమ్స్ సిసిరోలియో మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ఈ పాటకి పనిచేయడం చాలా స్పెషల్. మణిశర్మగారికి నేను ఏకలవ్య శిష్యుడిని. చంద్రబోస్‌గారితో కలిసి పని చేయాలని ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నాను. ఆ అవకాశం ఈ పాటతో రావడం అదృష్టంగా భావిస్తున్నాను. అందరికీ ధన్యవాదాలు. ఈ పాట మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను' అన్నారు.

# జూన్ 6న శ్రీ శ్రీ శ్రీ రాజావారు

నార్నే నితిన్ ,చిత్ర పరిశ్రమలోకి ఎన్టీఆర్ బావమరిదిగా ఎంట్రీ ఇచ్చి వరుస విజయాలు అందుకుంటున్న యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో.తనకంటూ ఓ పంథాని ఏర్పరచుకుని ప్రేక్షకుల మదిలో నటన పరంగా మంచి మార్కులు సంపాదించుకుంటున్నారు నార్నే నితిన్ .అలాగే జాతీయ అవార్డు విన్నర్ , "శతమానం భవతి" దర్శకులు సతీష్ వేగేశ్న దర్శకత్వంలో నార్నె నితిన్'శ్రీ శ్రీ శ్రీ రాజావారు' జూన్ 6న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన సరసన సంపద హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వేధాక్షర మూవీస్ పతాకంపై చింతపల్లి రామారావు నిర్మించారు. అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో యూత్ ఫుల్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రం అత్యధిక థియేటర్లలో జూన్ 6న ప్రేక్షకులకు ముందుకు రానుంది. ఈ చిత్ర ట్రైలర్‌ను హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు సతీష్ వేగేశ్న, నిర్మాత చింతపల్లి రామారావు, కో ప్రొడ్యూసర్ సుబ్బారెడ్డి,, దర్శక నిర్మాత రాజేష్ పుత్ర, రఘు కుంచే, రచ్చ రవి, సంగీత దర్శకుడు కైలాషా మీనన్ తదితరులు పాల్గొన్నారు.



**ఈ సందర్భంగా దర్శకుడు సతీష్ వేగేశ్న మాట్లాడుతూ..** మా "శ్రీ శ్రీ శ్రీ రాజావారు" సినిమా సాంగ్స్, ట్రైలర్‌ను సక్సెస్ చేసిన మీ అందరికీ థ్యాంక్స్. ఈ సినిమాలో నరేష్‌గారు ఒక డైలాగ్ చెబుతారు. మనల్ని మనం జయించు కోవడమే సక్సెస్ అంటే. ఈ కాన్సెప్ట్‌తో సినిమాను రూపొందించాం. మా హీరో నార్నే నితిన్ పక్కింటి కుర్రాడిలా మొదలు పెట్టి, యాక్షన్ పరంగా ఆకట్టుకుంటూ అద్భుతంగా పర్‌ఫార్మ్ చేశాడు. హీరోయిన్ సంపద మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. నా సినిమాల్లో ఎక్కువమంది ఆర్టిస్టులు ఉంటారు. కారణం మన కుటుంబాల్లో ఎలా ఎక్కువమంది మనవాళ్లు ఉండేవారో. నా కథల్లోనూ అలాంటి పాత్రలే పలకరిస్తాయి. మరుగున పడిన కొన్నింటిని చూపించాలనే నా మూవీస్ ద్వారా తాపత్రయపడుతుంటాను. అలాంటి ప్రయత్నమే "శ్రీ శ్రీ శ్రీ రాజావారు". ఈ సినిమా మిమ్మల్ని నిరాశపర్చదు. అన్ని విషయాల్లో ఆకట్టుకుంటుంది. నా టెక్నికల్ టీమ్ అందరూ చాలా కష్టపడి పనిచేశారు. అయితే మేము ఎంత కష్టపడినా మీ ఆదరణ ఉంటేనే సక్సెస్ అవుతుంది. జూన్ 6న థియేటర్స్ లోకి వస్తున్న "శ్రీ శ్రీ శ్రీ రాజావారు" సినిమాను సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.





**నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ..** ఒక మంచి కమర్షియల్ ఎలిమెంట్స్‌తో బిగ్ హిట్ మూవీని నిర్మించాలని నార్నె నితిన్, వేగేశ్న సతీష్ కాంబినేషన్లో ఈ చిత్రాన్ని రూపొందించాం. మా చిత్ర హీరో నార్నె నితిన్ ఇటీవల మంచి యూత్‌ఫుల్ ఎంటర్టైనర్ మూవీస్‌తో వరుస విజయాలు అందుకుంటున్నారు. ఇక శ్రీ శ్రీ రాజావారు విషయానికొస్తే మంచి గ్రామీణ నేపథ్యంలో సాగే వెరైటీ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇది.పూర్తి కమర్షియల్ ఫార్మాట్‌లో భారీ తారాగణంతో తెరకెక్కించారు దర్శకుడు సతీష్ వేగేశ్న. అలాగే ఎన్టీఆర్ ఎంతో మెచ్చి, ఈ కథను ఎంపిక చేశారు. ఆయన అంచనాల మేరకు దర్శకుడు ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా తెరకెక్కించారు. కచ్చితంగా ఈ జూన్ 6న నార్నె నితిన్ ఖాతాలో ఆయ్, మ్యాడ్ తరహాలో మరో సూపర్ హిట్ హిట్ పడుతుందని గట్టిగా నమ్ముతున్నాం. అని అన్నారు.




AFTER SUPER HITS OF MAD ఆయ్ (MAD)² #Single UNSTOPPABLE HERO NARNE NITHIN IN & AS
SVM
SRI VEDAKSHARA MOVIES
RANGAPURAM RAGHAVENDRA
MURALI KRISHNA CHINTALAPATI
PRESENTS
JUNE 6TH
WORLDWIDE RELEASE IN THEATRES
FROM THE DIRECTOR OF
శతమానం భవతి
శ్రీ శ్రీ శ్రీ
రాజావారు
WRITTEN & DIRECTED BY VEGESNA SATISH
PRODUCED BY CHINTHAPALLI RAMARAO (BE)
CO-PRODUCER M. SUBBA REDDY MUSIC KAILAS MENON CINEMATOGRAPHY DAMU NARRAVULA EDITOR MADHU LYRICS SRIMANI ART RAMANJANEYULU
EXECUTIVE PRODUCERS CH V SARMA, RAJEEV KUMAR RAMA FIGHTS REAL SATISH PRODUCTION CONTROLLER AVULA YADAGIRI MAKEUP NAGU TADALA COSTUMES SURYA
CHIEF CO-DIRECTOR NARENDRA VARMA MANTENA CHIEF ASSOCIATE DIRECTOR VEGESNA PRADEEP RAJU PRO B. VEERABABU PUBLICITY DESIGNER ESHWAR ANDE DIGITAL MARKETING BIG FISH MEDIAS
Lucky Ads
BIG FISH MEDIA

# అమ్మాయిల్లో నమ్మకాన్ని కలిగించే దేవిక అండ్ డానీ

**జియోహాట్‌స్టార్, డిస్నీ హాట్‌స్టార్ నుంచి జియో హాట్ స్టార్‌గా పున: నిర్మితమై ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు తిరుగులేని, బెస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తోన్న సంగతి తెలిసిందే.తాజాగా హాట్‌స్టార్ స్పెషల్స్‌లో భాగంగా, ఈ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'దేవిక అండ్ డానీ' అనే వెబ్ సిరీస్‌ను జూన్6 నుంచి అందిస్తుంది. ఈ వెబ్‌సిరీస్‌లో రీతూ వర్మ, సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, కోవై సరళ, సోనియా సింగ్, గోకరాజు రమణ, శివన్నారాయణ, వివా హర్ష, షణ్ముఖ్, అభినయ శ్రీ, మౌనికా రెడ్డి, ఈశ్వర్య వుల్లింగల తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. బి.కిషోర్ దర్శకత్వంలో సుధాకర్ చాగంటి దీన్ని నిర్మించారు. జూన్6 నుంచి ఈ సిరీస్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.**




**హీరోయిన్ రీతూవర్మ మాట్లాడుతూ..** "వెబ్ సిరీస్ చేయాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్నాను. ఔట్ ఆఫ్ ది బాక్స్ కాన్సెప్ట్ వస్తే చేద్దామనుకున్నాను. ఆ సమయంలో 'దేవిక అండ్ డానీ' వంటి నిజాయతీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇలాంటి ఓ కథను నమ్మి ప్రొడ్యూస్ చేసిన మా సుధాకర్‌గారికి థాంక్స్. ఆయన మంచి సినిమాలను, సిరీస్‌లను అందించాలనే ఉద్దేశంతో జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌ను స్టార్ట్ చేశారు. ఇంకా ఇలాంటి సిరీస్‌లు, సినిమాలను ఎన్నింటినో చేయాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ కిషోర్‌గారు చాలా సరదాగా ఉండే వ్యక్తి. ఫోకస్‌గా ఉంటారు. వెంకట్ దిలీప్‌గారు మిస్టర్ పర్‌ఫెక్ట్. ఇప్పుడు స్క్రీన్‌పై చూస్తుంటే ఆయన ఎంత గొప్పగా ఆలోచించారో అర్థమవుతుంది. మా డానీ సూర్య ఎంతో హార్డ్ వర్కింగ్ పర్సన్. చాలా ఇన్వాల్వ్ అయ్యి నటించాడు. సుబ్బు పాత్రలో నటించిన శివ కందుకూరి తన పాత్రలో ఒదిగిపోయారు. సుబ్బరాజుగారు, కోవైసరళగారు సహా ఎంటైర్‌టీమ్‌కు థాంక్స్. నందిని ఎంతో హార్డ్ వర్క్ చేసింది. తనకు స్పెషల్ థాంక్స్. చాలా మంది అమ్మాయిలకు చుట్టు పక్కల ఉండేవాళ్లు నువ్వు ఇది చేయలేవు అని చెప్పి డిస్కరేజ్ చేస్తుంటారు. కానీ అలాంటి వారికి ఈ సిరీస్ ఓ నమ్మకాన్ని కలిగిస్తుంది. మా సిరీస్ 'దేవిక అండ్ డానీ' జూన్6 నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది" అన్నారు.

**సూర్యవశిష్ట మాట్లాడుతూ..** "సాధారణంగా ఊర్లలో ఉండే అమ్మాయిలకు చాలా ఇబ్బందులుంటాయి. ఈ పని చేయాలని, ఆ పని చేయకూడదని అంటుంటారు. అలాంటివాళ్లు బయటకు వెళితే ఎలా మారుతారనే ఓ విషయాన్ని చక్కగా 'దేవిక అండ్ డానీ'లో చూపించారు. దేవిక అనే అమ్మాయి జీవితాన్ని డానీ, సుబ్బు లాంటి పాత్రలు ఎలా మార్చాయనేది కూడా ఇందులో చూడొచ్చు. తప్పకుండా ఈ సిరీస్ అందరికీ నచ్చుతుంది. నిర్మాత సుధాకర్ అరుదైన వ్యక్తి. మా డైరెక్టర్ కిషోర్‌గారు మా ఫ్యామిలీ మెంబర్‌లా మాతో కలిసిపోయారు. సినిమాటోగ్రాఫర్ దిలీప్‌గారి ఫ్రేమింగ్, లైటింగ్ సూపర్బ్. నందినిగారు బిహైండ్ ది సీన్స్ ఎంతో కష్టపడ్డారు. ఫ్రెష్ కంటెంట్‌ను అందిస్తోన్న జియో హాట్‌స్టార్‌కి థాంక్స్. రీతూవర్మ చాలా మంచి కోస్టార్. శివ కందుకూరి అయితే నా బ్రదర్‌లా మారిపోయారు. తను అద్భుతంగా నటించాడు. డానీ పాత్రలో చాలా షేడ్స్ ఉంటాయి. ఆడియెన్స్‌కు అన్నీ పాత్రలు చక్కగా కనెక్ట్ అవుతాయి" అన్నారు.

**శివ కందుకూరి మాట్లాడుతూ..** "వెబ్ సిరీస్ అంటే సాధారణంగా ఎంత వల్గర్ ఉందనే దాని గురించి మనం మాట్లాడుతున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో 'దేవిక అండ్ డానీ' వంటి క్లీన్ స్క్రిప్ట్‌ను యాక్సెప్ట్ చేయటం గొప్ప విషయం. మంచి వేల్యూస్ ఉన్న స్క్రిప్ట్‌ను ఒప్పుకున్నందుకు జియో హాట్‌స్టార్ వారికి ధన్యవాదాలు. మంచి కంటెంట్‌ను అందించటానికి వారు ముందుకొచ్చారు. మా నిర్మాత సుధాకర్‌గారికి థాంక్స్. సినిమాకు ఏమాత్రం తగ్గకుండా గొప్ప టెక్నికల్ వేల్యూస్‌తో సిరీస్‌ను రూపొందించారు. ఇందులో నేను సుబ్బు అనే పాత్రను పోషించాను. దేవిక అనే అమ్మాయి జీవితంలో వచ్చే ప్రతీ పాత్ర ఎలా ట్రావెల్ చేసిందో ఇందులో మనం చూడొచ్చు. సుబ్బు అనే ఫన్నీ పాత్రను చేయటాన్ని ఎంజాయ్ చేశాను. నాపై నమ్మకంతో నాకు ఇంత మంచి పాత్ర ఇచ్చిన మా డైరెక్టర్ కిషోర్‌గారికి థాంక్స్. మా అందరినీ ఇంత బాగా చూపించిన మా సినిమాటోగ్రాఫర్ వెంకట్ దిలీప్‌గారికి థాంక్స్. దేవిక పాత్రను రీతూవర్మ గొప్పగా చేసింది. ఆమె ఇంతకు ముందు చాలా మంచి పాత్రల్లో మనకు కనిపించింది. ఇప్పుడిది మరో మంచి పాత్ర అవుతుంది. సూర్యవశిష్ట చేసిన డానీ, తన పాత్రలోని వేరియేషన్స్‌ను చక్కగా చేశాడు. 'దేవిక అండ్ డానీ' జూన్ 6 నుంచి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అందరికీ ఈ సిరీస్ నచ్చుతుందనే నమ్మకం ఉంది" అన్నారు.

**నిర్మాత సుధాకర్ చాగంటి మాట్లాడుతూ..** "'దేవిక అండ్ డానీ' వంటి సిరీస్‌తో మీ ముందుకు రానుండటం ఎంతో ఆనందంగా ఉంది. ఇది ఏడు ఎపిసోడ్స్ ఉన్న సిరీస్. జియో హాట్‌స్టార్ వారు ఎంతగానో సపోర్ట్ చేశారు. జూన్6న స్ట్రీమింగ్ కానున్న ఈ సిరీస్‌ను ఎంతగానో ఎంజాయ్ చేస్తారు. ఎంటర్‌టైన్మెంట్, ఎమోషన్స్ సహా అన్నీ ఎలిమెంట్స్ ఉండే సిరీస్ ఇది. నందినిగారికి థాంక్స్. ఆమె ఎంతో సపోర్ట్ చేశారు. దర్శకుడు కిషోర్‌గారు సిరీస్‌ను చక్కగా తెరకెక్కించారు. వెంకట్‌గారు ఫెంటాస్టిక్ విజువల్స్ అందించారు. దీపక్‌రాజ్‌గారు కథ, డైలాగ్స్ ఇచ్చినందుకు ఆయనకు స్పెషల్ థాంక్స్. దేవిక పాత్రలో రీతూవర్మ అద్భుతంగా నటించారు. ఓ పల్లెటూరులో ఉండే ఓ అమ్మాయి ఎలా ఎదిగిందనే కథతో ఇది రూపొందింది. డానీ పాత్రలో సూర్య, సుబ్బు పాత్రలో శివ కందుకూరి చక్కగా నటించారు. అందరికీ థాంక్స్" అన్నారు.

**డైరెక్టర్ బి.కిషోర్ మాట్లాడుతూ..** "'శ్రీకారం' తర్వాత ఈ సిరీస్ చేయటం చాలా ఆనందంగా ఉంది. టీజర్, ట్రైలర్, ఇప్పుడు చూసిన రెండు ఎపిసోడ్స్ అందరికీ నచ్చే ఉంటుంది. దీపక్ రాజ్ అనే రైటర్ దగ్గర నుంచి ఈ ప్రయాణం ప్రారంభమైంది. తర్వాత ఈ జర్నీలో రీతూవర్మ, సూర్య, శివ కందుకూరి, సుబ్బరాజ్‌గారు అందరూ చక్కగా సపోర్ట్ చేశారు. సినిమాటోగ్రాఫర్ వెంకట్ దిలీప్‌గారు అద్భుతమైన విజువల్స్‌ను అందించారు. మ్యూజిక్ డైరెక్టర్ జై క్రిష్, ఎడిటర్ కార్తీక్ అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. నందినిగారు బిహైండ్ ది స్క్రీన్ అంతా తానై సపోర్ట్ చేశారు. మా నిర్మాత సుధాకర్‌గారు తన ప్రయాణాన్ని సిరీస్‌తో ప్రారంభించారు. ఇంకా ఎన్నో గొప్ప సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. 'దేవిక అండ్ డానీ' సిరీస్ చూసే ఆడియెన్స్ సమయం వృథా కాదు. ప్రతీ క్షణాన్ని ఎంజాయ్ చేస్తారు" అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో మౌనిక, నందిని, సినిమాటోగ్రాఫర్ వెంకట్ సి.దిలీప్, మ్యూజిక్ డైరెక్టర్ జై క్రిష్, ఎడిటర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# చెన్నై లవ్‌స్టోరీలో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీప్రియ

**"బేబీ" విజయం తర్వాత రచయిత-దర్శకుడు సాయి రాజేష్ మరియు నిర్మాత ఎస్‌కెఎన్ "చెన్నై లవ్ స్టోరీ" పేరుతో వచ్చారు. ఈ కొత్త చిత్రం తొలి ప్రేమ ఆలోచనపై కొత్త దృక్పథాన్ని అందిస్తుంది, ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించడానికి మేకర్స్ ఇటీవల టీజర్‌ను విడుదల చేశారు.**



ఈ వీడియోలో ప్రధాన నటులు కిరణ్ అబ్బవరం మరియు శ్రీ గౌరీప్రియ బీచ్‌లో కలిసి కూర్చున్నారు. శ్రీ గౌరీ ప్రియ "బేబీ"లోని లైన్‌ను ప్రశంసించినప్పుడు, కిరణ్ ఒక చమత్కారమైన వ్యాఖ్యతో ఎదురుదాడి చేస్తాడు: "తొలి ప్రేమ స్వచ్ఛమైనది అయితే, ప్రతి ఒక్కరి ప్రేమ వారి తల్లితో ఆగి పోయి ఉండాలి, ఎందుకంటే అది మనమందరం అనుభ వించే మొదటిప్రేమ." ఒక సంబంధంలో విఫలమవడం అంటే మంచి వ్యక్తి ఇంకా రాలేదని ఆయన ఇంకా జతచేస్తున్నారు. "తొలిప్రేమ తోపేమి కాదు" అని ఆయన ప్రకటించారు. టీజర్‌లోని ఉల్లాస భరితమైన సంభాషణ మరియు సందేశం ఆసక్తిని రేకెత్తించాయి. కిరణ్ అబ్బవరం మృదువుగా మరియు స్నేహశీలియైన వ్యక్తిగా కనిపిస్తుండగా, శ్రీ గౌరీప్రియ చాలా అందంగా కనిపిస్తుంది.

"చెన్నై లవ్ స్టోరీ" చిత్రానికి నూతన దర్శకుడు రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు, సాయి రాజేష్ కథ, మాటలు అందిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మణి శర్మ సంగీతం అందిస్తున్నారు.


FROM THE MAKERS OF
కలర్ ఫోటో & Baby
SRI GOURI PRIYA
KIRAN ABBAVARAAM
చెన్నై లవ్ స్టోరీ
CHENNAI LOVE STORY
GLIMPSE
OUT NOW
STORY & PRODUCED BY SAI RAJESH
PRODUCED BY SKN
SCREENPLAY & DIRECTED BY RAVI NAMBURII
A MANI SHARMA MUSICAL MAGIC
DHEERAJ MOGILINENI VISWAS DANIEL ANANTH SRIRAM RAMESH PEDDETI
BHASKAR MUDAVAT SANTOSH NAIDU VISHALA DATLA DEVI PARUCHURI
SYAM PRASAD MEKA ANANTH KANCHERLA LUCKY BEZAWADA SEKHAR BALABOMMA

# ఘనంగా ఎస్వీ కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు

## 32 ఏళ్ల కెరీర్‌లో 42 ఎవర్ గ్రీన్ చిత్రాలను అందించిన దిగ్దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి

**సకుటుంబంగా చూసే ఎన్నో చిత్రాలను రూపొందించి తెలుగు చిత్ర పరిశ్రమకు మర్చిపోలేని ఘన విజయాలు అందించిన దిగ్దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి. 32 ఏళ్ల కెరీర్‌లో 42 ఎవర్ గ్రీన్ మూవీస్ రూపొందించారు ఎస్వీ కృష్ణారెడ్డి. ఈ రోజు ఆయన పుట్టినరోజు వేడుకల్ని హైదరాబాద్ ఎఫ్ఎన్ సీసీ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ఆమని, ఇంద్రజ, లయ, అలీ, శివాజీ రాజా, తనికెళ్ల భరణి, బ్రహ్మానందం, చంద్రబోస్, రవళి, రాజేంద్రప్రసాద్, రోజా, మురళీ మోహన్, బండ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.**

**ఈ కార్యక్రమంలో హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ..** నన్ను హీరోగా నిలబెట్టిన ఫిల్లర్స్ లాంటి దర్శకులు ఇద్దరు. ఒకరు ఈవీవీ సత్యనారాయణ, మరొకరు ఎస్వీ కృష్ణారెడ్డి. ఘటోత్కచుడు చిత్రంలో అర్జునుడిగా నటించాను. అది మా కాంబినేషన్‌లో మొదటి సినిమా. ఆ తర్వాత వినోదం, ఎగిరే పావురమా, ఆహ్వానం.. ఇలా పది చిత్రాలు చేశాను. నేను హీరోగా ఎదిగేందుకు ఆయన సినిమాలన్నీ ఎంతో ఉపయోగపడ్డాయి. అన్నారు.

**నటుడు అలీ మాట్లాడుతూ..** ఎస్వీ కృష్ణారెడ్డిగారు, అచ్చిరెడ్డిగారు చేసిన ఎన్నో చిత్రాల్లో నేను నటించాను. నా జీవితంలో యమలీల సినిమా ఎప్పటికీ మర్చిపోలేను. స్నేహానికి వీరిద్దరూ మారుపేరు. నాలాగే ఎంతోమంది నటీనటుల కెరీర్‌లను నిలబెట్టిన దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి గారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నా. అన్నారు.

**నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ..** నా నట జీవితం యమలీలకు ముందు యమలీల తర్వాత అని చెప్పుకోవాలి. ఆ సినిమాలో తోటరాముడిగా నాకు మంచి పేరు వచ్చింది. ఎస్వీ కృష్ణారెడ్డిగారి చిత్రాల్లో నటించడం మర్చిపోలేని అనుభవం. అన్నారు.

**లిరిసిస్ట్ చంద్రబోస్ మాట్లాడుతూ..** ఎస్వీ కృష్ణారెడ్డిగారు మా కుటుంబంలో పెద్ద లాంటి వారు. ఆయన నాకు ఎన్నో అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించారు. సినిమాలోని అన్ని పాటలు రాసే అవకాశం కూడా ఎస్వీ కృష్ణారెడ్డి కల్పించారు. మా కుటుంబం ఆయనను ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. అన్నారు.


**నిర్మాత బండ్ల గణేష్ మాట్లాడుతూ..** ఎస్వీ కృష్ణారెడ్డిగారి గురించి మాట్లాడితే నా తండ్రి గురించి మాట్లాడినట్లు ఉంటుంది. నాకు యాక్టింగ్ రాకున్నా వినోదం సినిమాలో అవకాశం ఇచ్చి ప్రోత్సహించారు. ఇండస్ట్రీలో ఎలా ఉండాలో ఎలా ఉండకూడదో నేర్పించారు. అలా నటుడిగా కొనసాగి పవన్‌కల్యాణ్ గారి వల్ల నిర్మాతను అయ్యాను. నా జీవితం ఊహించని విధంగా మారిపోయింది. అన్నారు.

**నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ..** ఎస్వీ కృష్ణారెడ్డి గారు పుట్టినరోజు మా అందరికీ పండుగ రోజు. మా ఇంట్లో ఇవాళ ఇంపార్టెంట్ వేడుక ఉన్నా ఇక్కడికి వచ్చాను. కృష్ణారెడ్డిగారి పుట్టినరోజు ఈవెంట్‌లో పాల్గొనకపోతే తప్పుచేసిన భావం కలుగుతుంది. ఆయనతో మాకున్న అనుబంధం అలాంటిది. కృష్ణారెడ్డి గారు, అచ్చిరెడ్డిగారు రామలక్ష్మణుల లాంటి వారు. అన్నారు.

**నటి లయ మాట్లాడుతూ..** ఎస్వీ కృష్ణారెడ్డి గారి దర్శకత్వంలో పనిచేసే అవకాశం నాకు దక్కడం ఎంతో సంతోషంగా ఉంది. ఇప్పుడు మళ్లీ అవకాశం ఉంటే ఆయన దర్శకత్వంలో నటించాలని ఉంది. అన్నారు.

**నటి ఇంద్రజ మాట్లాడుతూ..** నేను ఏ వేదిక మీద మాట్లాడినా ముందు ఎస్వీ కృష్ణారెడ్డి గారికి థ్యాంక్స్ చెప్పే మాట్లాడుతా. ఆయన లేకుంటే నాకు ఇంద్రజ అనే పేరు లేదు, హీరోయిన్‌గా కెరీర్ లేదు. దేవుడు నా కోసం పంపిన ఏంజెల్ కృష్ణా రెడ్డిగారు అనుకుంటాను. అన్నారు.

**నిర్మాత అచ్చిరెడ్డి మాట్లాడుతూ..** దర్శకుడు కేవీరెడ్డిగారిని ఎస్వీ కృష్ణారెడ్డి స్ఫూర్తిగా తీసుకున్నాడు. దర్శకరత్న దాసరిగారికి ఏకలవ్య శిష్యుడిని అని ఎస్వీ చెప్పుకునేవారు. ఎస్వీ కృష్ణారెడ్డిని నువ్వు డైరెక్టర్ అవుతావు అని ఎంకరేజ్ చేశా. మా కాంబినేషన్‌లో





గొప్ప చిత్రాలు రూపొందించాడు. మా మూవీస్‌లో చేసిన కుటుంబమంతా దాదాపు 40 ఏళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతుండటం గర్వంగా ఉంది. వాళ్లంతా మా ఎస్వీ బర్త్ డే వేడుకలకు రావడం సంతోషాన్నిస్తోంది. అన్నారు.

**నటుడు, నిర్మాత మురళీ మోహన్ మాట్లాడుతూ..** కుటుంబ కథా చిత్రాలను రూపొందించి ఇండస్ట్రీకి స్ఫూర్తిగా నిలిచారు ఎస్వీ కృష్ణారెడ్డిగారు. ఆయన ఒక చిన్న సినిమా తీసినా అది చాలా పెద్ద విజయాన్ని అందుకునేది. ఈ రోజు ఆయన పుట్టినరోజు వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఎంతో ఎమోషనల్ గా మాట్లాడుతుడటం ఎస్వీ కృష్ణారెడ్డి గారి మంచితనానికి, గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం. అన్నారు.

**నటుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..** ఎస్వీ కృష్ణారెడ్డి ఎదుగుదలను చూసి ఎంతో గర్వపడిన వ్యక్తిని నేను. ఒకదానితో మరొకటి సంబంధం లేకుండా ఎన్నో గొప్ప చిత్రాల రూపొందించారు ఎస్వీ కృష్ణారెడ్డి. ఆ సినిమాల గురించి ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు మాట్లాడుకుంటారు. ఈ రోజు ఎస్వీ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. అన్నారు.

**నటి ఆమని మాట్లాడుతూ..** ఇండస్ట్రీలో హీరోయిన్‌గా నాకు జన్మనిచ్చింది ఈవీవీగారు అయితే పెంచింది ఎస్వీ కృష్ణారెడ్డి గారు. ఆయన దర్శకత్వంలో నేను నటించిన శుభలగ్నం మూవీ గురించి ఇప్పటికీ ప్రేక్షకులు అడుగుతుంటారు. ఆయన దర్శకత్వంలో నటించడం అదృష్టంగా భావిస్తున్నా. అన్నారు.

**నటి రోజా మాట్లాడుతూ..** ఎస్వీ కృష్ణారెడ్డి గారి దర్శకత్వంలో చేసిన శుభలగ్నం మూవీ నా కెరీర్‌లో ఎప్పటికీ గుర్తుండిపోతుంది. భర్తను కోటి రూపాయలకు అమ్మే అలాంటి ఘటనలు ఈ రోజు సమాజంలో జరుగుతున్నాయి. అంటే ఎంత ఫార్వార్డ్‌గా కృష్ణారెడ్డిగారి క్రియేటివిటీ ఉందో ఊహించుకోవచ్చు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. అన్నారు.

**దిగ్దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ..** ఎందరో మహానుభావులు. వాళ్లందరికీ నా తరుపున నమస్కారాలు చెబుతున్నా. నేను ఈ ప్రతిభావంతులకు అవకాశాలు ఇచ్చానని చెబుతున్నారు. కానీ వాళ్లు స్వతహాగా మంచి టాలెంట్ ఉన్నవారు. నా మూవీస్ ద్వారా వారి ప్రతిభ ప్రేక్షకులకు మరింతగా తెలిసింది. అంతేగానీ నేను వారికి ప్రత్యేకంగా చేసిందేమీ లేదు. నన్ను మొదటినుంచీ ప్రోత్సహిస్తూ, నా వెంటే అండగా నిలబడిన అచ్చిరెడ్డి గారికి నేను కృతజ్ఞతలు చెప్పుకుంటాను. అలాగే హీరోగా నటించి నా మొదటి మూవీకి అవకాశం ఇచ్చిన రాజేంద్రప్రసాద్ గారికి థ్యాంక్స్ అన్నారు.






# తొమ్మిదేళ్ల తర్వాత వచ్చిన నన్ను ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు - హీరో మంచు మనోజ్

**బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ బీభత్సం 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతీలాల్ గాడా సమర్పించారు. మే 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ బ్లాక్ బస్టర్ హిట్ ని అందుకుని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ బీభత్సం 'భైరవం' క్యూ & ఏ ప్రెస్ మీట్ నిర్వహించారు.**



**మనోజ్ గారు సినిమాలో మీ వాయిస్, డిక్షన్ మోహన్ బాబు గారి సిమిలారిటీస్ కనిపించింది? ఇది కావాలని ట్రై చేశారా ?**

అది డిఎన్ఏ. ఆయన దగ్గర నుంచి నాకు వచ్చిన ఆస్తి. తొమ్మిదేళ్ల తర్వాత ప్రేక్షకులు ముందుకు వచ్చాను. నన్ను ఎంతో గొప్పగా ఆదరించారు. ఈ సందర్భంగా ఆడియన్స్ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా సినిమా స్టార్టింగ్ నుంచి మాకు ఎంతగానో సపోర్ట్ చేసిన మీడియాకి, సోషల్ మీడియాకి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్‌కి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మీ అందరి సపోర్టు ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను. నన్ను మళ్ళీ ఆశీర్వదించిన సినీ కళామతల్లికి నమస్కరిస్తున్నాను.

నేను చేసిన గజపతి క్యారెక్టర్‌కి చాలా డెప్త్ ఉంది. ఈ సినిమా కోసం డబ్బింగ్‌కి కష్టపడి నంత ఏ సినిమాకి కష్టపడలేదు. డైరెక్టర్ గారు చాలా పవర్‌ఫుల్‌గా క్యారెక్టర్ డిజైన్ చేశారు. ఈ సినిమాకి పేరు వచ్చిందంటే దానికి కారణం మా డైరెక్టర్‌గారు. మా కోస్టార్స్. ముగ్గురు హీరోలకి సమానంగా పేరు వచ్చింది. ఈ క్రెడిట్ డైరెక్టర్‌గారికి దక్కుతుంది.

**విజయ్ గారు ముగ్గురు హీరోల్ని డీల్ చేయడం కష్టమనిపించిందా ?**

ముగ్గురు ముగ్గురిని హ్యాండిల్ చేయడం చాలా ఈజీ. కథలో మూడు క్యారెక్టర్స్‌ని బ్యాలెన్స్ చేయడం కష్టం. అందరు ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకుని బ్యాలెన్స్ చేయాల్సి ఉంటుంది. దానికి చాలా వర్క్ చేశాం.

సినిమాకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. ముగ్గురు హీరోలకి ఇది అద్భుతమైన కం బ్యాక్ అని ఆడియన్స్ చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది.

**సాయి గారు.. భైరవం సినిమా మీకు ఎలాంటి ఎక్స్పీరియన్స్ ఇచ్చింది ?**

ఈ సినిమాలో నా పర్ఫార్మెన్స్‌కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. నిజానికి ఇలాంటి కథ దొరికినప్పుడే మన పెర్ఫార్మన్స్‌కి స్కోప్ ఉంటుంది. అలాంటి కథ భైరవంతో రావడం చాలా ఆనందాన్నిచ్చింది. ఇది నాకు ఇది నా కెరీర్‌లో మోఎస్ట్ మెమరబుల్ మూవీ. ఈ సినిమా జనాల్లోకి వెళ్లిపోయింది. చూసిన ప్రతి ఆడియన్‌కి ఒక మంచి ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. మా భైరవం థియేటర్స్‌లో చూడాల్సిన సినిమా. తప్పకుండా మీ దగ్గరలో ఉన్న థియేటర్స్‌కి వెళ్లి మా సినిమాలు చూసి మమ్మల్ని బ్లెస్ చేయాలని కోరుకుంటున్నాను. మంచి థియేటర్ ఎక్స్పీరియన్స్ ఉన్న సినిమా ఇది. మంచి హైతో ఆడియన్స్ బయటకు వస్తారు.

**రోహిత్ గారు.. ఈ సినిమాలో మీరు చాలా సెటిల్‌గా యాక్ట్ చేశారు.. ముందుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**



ఈ సినిమాకి చాలా మంచి టీం కుదిరింది. విజయ్‌కి చాలా క్లారిటీ ఉంది. తనతో మాట్లాడి క్యారెక్టర్‌కి తగ్గట్టుగా చేయడం జరిగింది. నిజానికి నేను ఇంత మాస్ క్యారెక్టర్ ఎప్పుడూ చేయలేదు. డైరెక్టర్ విజయ కారణంగానే అంతా సెటిల్డ్ పెర్ఫార్మెన్స్‌ని ఇవ్వగలిగాను. ఇప్పటివరకు సినిమా చూసిన ఆడియన్స్ అందరు కూడా చాలా మంచి ఫీడ్ బ్యాక్ ఇస్తున్నారు. ఇది థియేటర్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే సినిమా. మీరందరు కూడా థియేటర్స్ వెళ్లి సినిమా చూసి మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను.

**మనోజ్ గారు.. ఈ సినిమా కోసం మీకు వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఏమిటి?**

ఒక్కటని చెప్పలేను. చాలా కాంప్లిమెంట్స్ వచ్చాయి. చాలామంది ఇంతకాలం మిమ్మల్ని మిస్ అయ్యాను అని చెప్పడం చాలా ఎమోషనల్ గా అనిపించింది. నా ఇంట్రడక్షన్‌కి ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ అప్లోజ్ చాలా హ్యాపీనెస్ ఇచ్చింది. అది చూసినప్పుడల్లా చాలా ఎమోష నల్‌గా అనిపించింది. ఇదంతా గాడ్ బ్లెస్సింగ్‌గా భావిస్తున్నాను.

**రాధా మోహన్ గారు రీరిలీజ్ లు కొత్త సిని మాల పై ఎఫెక్ట్ చూపిస్తాయని భావిస్తున్నారా ?**

ఎఫెక్ట్ అన్నమాట కొంతవరకు కరెక్టే. కానీ ఏది మనం ఆపలేం. ఈ ట్రెండ్ ఏడాదిగా మొదలైంది. ఒకరు చేస్తున్నారని మరొకరు చేస్తున్నారు. నేను కూడా బెంగాల్ టైగర్ మళ్ళీ రిలీజ్ చేస్తానేమో. ఎఫెక్ట్ అయితే ఉంటుంది కానీ అల్టిమేట్‌గా ఆడియన్స్ ఛాయిస్. దీనిపై చాంబర్లో ఇంకా ఎలాంటి డిస్కషన్ జరగలేదు. అయితే శుక్రవారం కాకుండా సోమవారం చేసుకుంటే బాగుంటుందని ఆలోచన నాకు తట్టింది. దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. దీనిపై అందరూ కలిసి ఒక నిర్ణయం తీసుకోవాలి.

**సాయిగారు.. క్లైమాక్స్‌లో పూనకం యాక్షన్ సీక్వెన్స్ గురించి అందరూ మాట్లాడుతున్నారు దానికోసం ఎలాంటి ప్రిపరేషన్ తీసుకున్నారు?**

నాకు ఈ కథలో ఎక్సయిట్ చేసిన పాయింట్ అదే. నేను కూడా ఆ సీక్వెన్స్‌కి ద బెస్ట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాను. పూనకం చేయడం అనేది వెరీ చాలెంజింగ్. కరెక్ట్ మీటర్ ని పట్టుకోవడం టఫ్. లక్కీగా నేను డైరెక్టర్ గారు కరెక్ట్ మీటర్ పట్టుకుని చేయడం జరిగింది. దానికి ఆడియన్స్ నుంచి ఎంత మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమాలో డైలాగ్ డెలివరీ కూడా కొత్తగా ట్రై చేసాం. దానికి ముందుగానే చాలా చక్కని ప్రిపరేషన్ ఉండేది. రెండు మూడు రోజులు ముందుగానే ప్రాక్టీస్ చేసేవాడిని. అది వెరీ చాలెంజింగ్. చాలెంజ్‌గా తీసుకొని చేయడం జరిగింది.

**అతిథి గారు ..ఈ సక్సెస్‌ని ఎలా ఎంజాయ్ చేస్తున్నారు ?**

ఎంత మంచి టాలెంట్ టీంతో తెలుగు ఇండస్ట్రీలోకి రావడం చాలా ఆనందంగా ఉంది. ఇంతకంటే బెటర్ డెబ్యు మరొకటి ఉండదు. అందరికీ బిగ్ థాంక్స్. మా టీమ్ అందరికీ కంగ్రాజులేషన్స్.

**రాధా మోహన్ గారు.. ముగ్గురు హీరోలతో సినిమా చేసి హిట్టు కొట్టారు ఎలా అనిపిస్తుంది ?**

నెక్స్ట్ టైం ఐదుగురు హీరోలతో చేయాలని పిస్తుంది (నవ్వుతూ) నిజంగా ఇది వెరీ చాలెంజింగ్. కంటెంట్ సబ్జెక్టు ఆర్టిస్టుల్ని డిమాండ్ చేస్తుంది. ముగ్గురు ఇంపార్టెన్స్ ఉన్న ఆర్టిస్టులు కావాలి. మా హీరోలు అద్భుతంగా చేశారు. ఈ జర్నీలో మాకు చాలా సపోర్ట్ చేశారు.

**రోహిత్ గారు.. చంద్రబాబు నాయుడు గారికి సినిమా చూపించారా?**

సినిమా నిన్ననే రిలీజ్ అయింది. కచ్చితంగా ఆయనకి ఇన్‌ఫామ్ చేస్తాను. ఫ్రీగా ఉన్నప్పుడు ఖచ్చితంగా చూస్తారు.

**మనోజ్ గారు.. మీ దగ్గర నుంచి మళ్లీ ఎంటర్టైన్మెంట్ సినిమాని ఆశించవచ్చా ?**

నెక్స్ట్ 90 ఎం.ఎల్ ఫేం శేఖర్‌రెడ్డిగారి దర్శకత్వంలో సినిమా వస్తుంది. అది హైలి ఎంటర్టైన్మెంట్ సినిమా. టైటిల్ కూడా అదిరిపోయింది త్వరలోనే అనౌన్స్ చేస్తాం.

**మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ చరణ్ పాకాల మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం. సినిమాకి ఎంత పెద్ద సక్సెస్ చేసిన ఆడియన్స్‌కి థాంక్యూ. మా టీమ్ అందరికీ బిగ్ కంగ్రాచ్యులేషన్స్. నా సాంగ్స్ బ్యాక్గ్రౌండ్ స్కోర్‌ని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియన్స్‌కి థాంక్యూ. ఓవరాల్‌గా సినిమాకి బ్లాక్ బస్టర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మరోసారి ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను' అన్నారు.

# పర్సంటేజ్ విధానం వల్లే సగటు నిర్మాతలకు మేలు

**- పీపుల్స్‌స్టార్ ఆర్. నారాయమూర్తి**
**కీలక మీడియా సమావేశం**

ప్రభుత్వాన్ని సినీ పెద్దలు కలవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అనడంలో తప్పు లేదని ప్రముఖ నటుడు, దర్శక నిర్మాత పీపుల్ స్టార్ ఆర్.నారాయణమూర్తి అన్నారు. అదే సమయంలో హరిహర వీరమల్లు పేరుతో పర్సంటేజీ సమస్యను పక్కదారి పట్టించారని ఆయన ఆక్షేపించారు. పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ప్రకటన రావడం, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేశ్ కుట్ర కోణం ఉందని అనుమానించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ ప్రసాద్‌ల్యాబ్ వద్ద ఇటీవల సినీ పరిశ్రమకు, ఏపీ ప్రభుత్వానికి మధ్య జరిగిన పరిణామాలపై మీడియాతో మాట్లాడారు.

**ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ..** ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ప్రజా గాయకుడు గద్దర్ పేరిట తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అవార్డులు ప్రకటించడం నాకు మామూలు ఆనందంగా లేదు. చాలా హ్యాపీ. ఇండస్ట్రీ ఉనికిని గుర్తించి గౌరవించినందుకు సీఎం రేవంత్‌రెడ్డిగారికి, ఆయన టీమ్‌కు నా నమస్కారాలు. అలాగే అవార్డు గ్రహీతలకు నా అభినందనలు. నంది అవార్డులు కూడా మన చంద్రబాబునాయుడు అక్కడ ప్రకటించాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నా.

**పర్సంటేజి అంశాన్ని హరిహర వీరమల్లుకు ముడిపెట్టడం సరికాదు..**

ఇటీవల సినీ పరిశ్రమలో పర్సంటేజి విధానం కావాలని ప్రొడ్యూసర్ కౌన్సిల్, ఫిల్మ్ చాంబర్‌లో చర్చలు జరుగుతున్నాయి. ఎప్పుడు చర్చలు ఫలప్రదం అవుతాయా, ఎప్పుడు సినీ పరిశ్రమలో పర్సంటేజి సిస్టమ్ వస్తుందా అని నా లాంటి సగటు నిర్మాతలందరికి తీరని విఘాతం జరిగింది. పర్సంటేజి ఇవ్వకపోతే హరిహర వీరమల్లు అనే సినిమాను ఆపడం కోసమే జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ ప్రకటిస్తున్నారనే మాట రావడం చాలా దుర్మార్గం. అదంతా ఉత్తదే. అది కరెక్ట్ కాదు. ఎవరైనా సినీ పరిశ్రమలో బంద్ ప్రకటించే ముందు నిబంధనల ప్రకారం మూడు వారాల ముందుగా తెలియజేయాలి. ఒక సమస్య మీద మేం పోరాడుతున్నాం, అది ఇంకా కొలిక్కి రాలేదు. కాబట్టి మేం బంద్ ప్రకటించబోతున్నాం అనే విషయాన్ని నిర్మాతలకు మూడు వారాల ముందు తెలియజేయాలేది నిబంధన. జూన్ 1న బంద్ ప్రకటిస్తే ఒకవేళ జూన్ 12 అంటే రెండు వారాలు కూడా కావు కదా. ఏ రకంగా హరిహర వీరమల్లుకు బంద్ వర్తిస్తుంది. అది కరెక్ట్ కాదు.

**అలా చేసి ఉంటే పవన్ కళ్యాణ్‌ను మరింత గౌరవించేవాళ్లం**

పవన్ కళ్యాణ్ మీద ఎవరు కుట్ర పన్నుతారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో విశ్వవిఖ్యాత ఎన్టీఆర్‌ను తలుచుకుంటూ ఎంత గర్విస్తామో అదే స్థాయిలో జనసేన పార్టీ పెట్టి ఇవాళ డిప్యూటీ సీఎం అయిన పవన్ కళ్యాణ్‌ను చూస్తే చిత్ర పరిశ్రమ అంత గర్విస్తుంది. హ్యాట్సాప్ టూ పవన్ కళ్యాణ్‌గారు. ఆయన సేవలను గుర్తించుకున్న చంద్రబాబునాయుడిగారికి సెల్యూట్. మేం పవన్ కళ్యాణ్‌పై ఏ రకంగా వ్యతిరేకులం కాం. కానీ పవన్ కళ్యాణ్ ఆఫీసు నుంచి అలాంటి ప్రకటన రావడం సరైంది కాదు. ఒకే వచ్చిందనుకోండి. ప్రపంచ యుద్ధాలను కూడా చర్చల ద్వారా ఆపొచ్చన్న మహాత్మాగాంధీ మాటలను గుర్తు చేసుకోవాలి. ఒక డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ అక్కడి సీఎం చంద్రబాబుతో మాట్లాడి హరిహర వీరమల్లు టాపిక్ మీరు ఎత్తకుండా సినీ పరిశ్రమ కష్టాల్లో ఉన్నప్పుడు చర్చించుకుందాం రావాలని పిలవాల్సింది. పెద్దన్న రోల్ పోషించి ఉంటే చలన చిత్ర పరిశ్రమ ఫ్రెండ్‌గా మేం మరింత గౌరవించేవాళ్లం.

**25 ఏళ్లుగా రగులుతున్న రావణకాష్టం.. పర్సంటేజ్ సమస్య**

పర్సంటేజ్ సిస్టమ్ వల్ల సినీ పరిశ్రమకు చాలా మేలు జరుగుతుంది. ఆ విధానం లేకపోవడం వల్ల సగటు నిర్మాత తీవ్రంగా నష్టపోతున్నాడు. మాల్స్, మల్టీప్లెక్స్‌లు వచ్చిన తర్వాత సింగిల్ థియేటర్లకు ఉనికి లేకుండా పోతుంది. తెలంగాణలో 500 ఉన్న థియేటర్లు ఇవాళ 200కు పడిపోయాయి. ఆంధ్రాలో 500కుపైగా ఉన్న సింగిల్ థియేటర్లు 300కు తగ్గాయి. సింగిల్ థియేటర్లు లేకపోతే ప్రేక్షకుల పరిస్థితి ఏంటి. సింగిల్ థియేటర్లను బతికించుకోవాలి. దానికి పర్సంటేజ్



విధానం కావాలి. పర్సంటేజ్ విధానం ఇవాల్టి సమస్య కాదు. 25 ఏళ్ల నుంచి కొనసాగుతుంది. ఈ పర్సంటేజ్ విధానం కావాలని కోరిన వాళ్లలో నేను కూడా ఒకణ్ని. ఆ రోజుల్లో సి.కళ్యాణ్, కిరణ్ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు అడిగాం. సమస్య పరిష్కారం కాలేదు. ఇదే ఫిల్మ్ ఛాంబర్ ముందు టెంటు వేశాం. సురేందర్‌రెడ్డిగారు, నట్టి కుమార్‌గారు, మోహన్‌గారు, బెక్కం వేణుగోపాల్ గారుసహా ఎంతోమంది ఆదిశేషగిరిరావు, కె.ఎస్. రామారావుగారు, చదలవాడ శ్రీనివాస్‌రావు గారు, అచ్చిరెడ్డిగారు, కృష్ణారెడ్డిగారు సంఘీభావం ప్రకటించారు. అయినా ఏమీ కాలేదు. నేను స్వయంగా వెళ్లి రామానాయుడిగారిని అభ్యర్థించా. నేను సురేష్‌బాబుతో మాట్లాడుతాను, నేను మీతో ఉంటాను అని చెప్పారు రామానాయుడు గారు. ఆ తర్వాత అల్లు అరవింద్‌గారిని రిక్వెస్ట్ చేశాం. అందరం కలిసి చర్చించుకుందాం. ఏది మంచో అదే చేద్దాం అన్నారు ఆయన. అయినా పర్సంటేజ్ విధానం అమల్లోకి రాలేదు. సునీల్ నారంగ్‌గారిని అడిగాం. అందరం ఏం చేస్తే అదే చేస్తాం అన్నాడాయన. ఆ తర్వాత దిల్ రాజు గారిని అడిగాం. దిల్ రాజు పర్సంటేజ్ విధానానికి ఒప్పుకున్నారు. అయినా ఫలప్రదం కాలేదు. మహానుభావుడు, మా గురువుగారు దాసరి నారాయణరావు గారి ఇంట్లో కేఎస్ రామారావు గారు, తమ్మారెడ్డి భరద్వాజగారు, సి.కళ్యాణ్ గారు అందరం సమావేశమయ్యాం. అప్పటి తెలంగాణ డిస్ట్రిబ్యూటర్ వీఎన్ఆర్ నాగేశ్వర్ రావుగారి సమక్షంలో చర్చించాం. అక్యుపెన్సీ పర్సంటేజ్ అని కొందరు, 50-50 అని కొందరు రకరకాలుగా మాట్లాడారు. ఈ అంశాన్ని తప్పకుండా తేలుద్దాం. పర్సంటేజి సిస్టమ్ పెట్టడానికి దాసరి నారాయణరావుగారు ఒప్పుకున్నారు. అయినా అమల్లోకి రాలేదు. ఆ తర్వాత కొన్ని రోజులకు పరిశ్రమ పెద్ద చిరంజీవిగారి దగ్గరకు వెళ్లాం. విజ్ఞప్తి చేశాం. టికెట్ ధరలు పెంచవద్దని, పర్సంటేజి విధానాన్ని అమలు చేయాలని అడిగితే చిరంజీవి గారు కృషి చేశారు. అయినా ఫలప్రదం కాలేదు. ఇది చాలా పెద్ద సమస్య. 25 ఏళ్లుగా ఈ సమస్య కొనసాగుతూనే ఉంది. అలాంటిది ఇవాళ పర్సంటేజి సిస్టమ్ కొలిక్కి వచ్చే దశలో హరిహర వీరమల్లుకు లింకు పెట్టడం సమంజసంగా లేదు. పర్సంటేజ్ సమస్యను పక్కదారి పట్టించారు. హరిహర వీరమల్లును ఫోకస్ చేశారు.

**ఆటో డ్రైవర్ తమ్ముడో ఏమన్నాడో తెలుసా..?**

నేను ఆటోల్లో ప్రయాణిస్తుంటా. ఓ రోజు తమ్ముడు ఫలానా సినిమా చూశావా అని ఆటో డ్రైవర్‌ను అడిగా. దానికి ఆ డ్రైవర్ తమ్ముడు ఏమన్నాడంటే.. సినిమా చూడాలని ఉంది. కానీ టికెట్ ధరలు చాలా పెంచారు. ఆ సినిమా హీరో ఫేవరేట్. నా దగ్గర డబ్బుల్లేవ్, అప్పు చేయాలంటే కష్టంగా ఉంది. చూడలేకపోతున్నాను" అన్నాడు.

**మనది సంక్షేమ రాజ్యం**

టికెట్ ధరలు పెంచితే సినిమాకు ఎంత నష్టం జరుగుతుందో చూడండి. ఎందుకు ధరలు పెంచుతారు. మన సిస్టమ్‌ను, నిబంధనలను గౌరవించాలి. అన్నింటికి మించి మనది సంక్షేమ రాజ్యం. సగటు ప్రేక్షకుడికి భారతదేశంలో సినిమానే వినోదం. పవన్ కళ్యాణ్ గారు, చంద్రబాబునాయుడు గారు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని నా విజ్ఞప్తి.

# గ్రాండ్‌గా బద్మాషులు ప్రీ రిలీజ్ ఈవెంట్.. జూన్ 6న థియేటర్స్‌లో !!

**శంకర్ చేగూరి దర్శకత్వంలో బి బాలకృష్ణ, రమా శంకర్ నిర్మించిన తాజా చిత్రం బద్మాషులు. ఈ చిత్రంలో మహేష్ చింతల, విద్యాసాగర్, బలగం సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, కవితా శ్రీరంగం, దీక్ష కోటేశ్వర్ కీలకపాత్రలో నటించారు. ఇటీవల విడుదలైన బద్మాషులు చిత్ర ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. వినోదం అందించే సన్నివేశాలు, మంచి కామెడీ తో ట్రైలర్ బాగా వైరల్ అయింది. ఈ చిత్రం జూన్ 6న రిలీజ్ అవుతున్న సందర్భంగా చిత్ర యూనిట్ తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దర్శకులు తరుణ్ భాస్కర్, మాలిక్ రామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.**

**ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చరణ్ అర్జున్ మాట్లాడుతూ..** మహేష్ చింతలకి అవకాశం వచ్చినట్లే చిత్ర పరిశ్రమలో ప్రతి ఒక్కరికి ఒక రోజు వస్తుంది. ఒక శుక్రవారం రోజు ప్రతి ఒక్కరు స్టార్లు అయ్యే అవకాశం ఉంటుంది. కాకపోతే దానికి కాస్త టైం పడుతుంది.




బద్మాషులు చిత్రంలో నటించిన ప్రతి ఒక్కరూ స్టార్లు కావాలని ఆశిస్తున్నా అని అన్నారు.

**ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ కి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ..** చాలామంది కామెడీ ని చాలా తేలిగ్గా తీసిపారేస్తుంటారు. కానీ ఆ కామెడీ సన్నివేశాలు వెనుక ఎంత కష్టం, నిజాయితీ దాగుందనేది చూసే వాళ్లకి అర్థం కాదు. ఆ సీన్లు రాసిన వాళ్లకే తెలుస్తుంది. పెళ్లిచూపులు చిత్రంలో కామెడీ సన్నివేశాలు రాస్తున్నప్పుడు మా నాన్న ఆరోగ్యం చాలా సీరియస్ గా ఉంది. చాలా టెన్షన్ పడుతూ రాత్రి వేళల్లో ఆ సన్నివేశాలు రాసాను. మన టాలెంట్ తో నిజాయితీగా ప్రయత్నిస్తే మన కష్టానికి వడ్డీతో సహా ప్రతిఫలం దక్కుతుంది. మా నాన్న కి కోపం వచ్చినప్పుడు నన్ను కామన్ గా తిట్టే పదం బద్మాష్. బద్మాషులు చిత్రం మంచి విజయం సాధించాలి. ఆరవ తేదీ ప్రతి ఒక్కరు ఈ చిత్రాన్ని చూడండి అని తరుణ్ భాస్కర్ అన్నారు.

**డైరెక్టర్ మాలిక్ రామ్ మాట్లాడుతూ..** టిల్లు స్క్వేర్ రాకముందు డిజె టిల్లు అనేది చిన్న చిత్రం. ఈ నగరానికి ఏమైంది చిత్రానికి ముందు పెళ్లి చూపులు అనేది ఒక స్మాల్ బడ్జెట్ మూవీ. ఈ రోజున విజయం సాధించే చిన్న బడ్జెట్ చిత్రాలే రేపు పెద్ద బడ్జెట్ చిత్రాలకు నాంది పలుకుతాయి. బద్మాషుల చిత్రం కూడా భవిష్యత్తులో ఒక పెద్ద చిత్రానికి నాంది పలకబోతోంది అని అనిపిస్తుంది. ఈ చిత్రం విజయం సాధించాలి అని మాలిక్ రామ్ అన్నారు.

**బద్మాషులు చిత్ర డైరెక్టర్ శంకర్ చేకూరి మాట్లాడుతూ..** తరుణ్ భాస్కర్ అన్న ఈ చెత్త ప్రీ రిలీజ్ కి వచ్చి బద్మాష్ లో చిత్రాన్ని మరో స్థాయికి పెంచారు. అందుకు ఆయనకు కృతజ్ఞతలు. బద్మాషులు మూవీ రెండు గంటల పాటు ఫన్ రైడ్ గా సాగుతుంది. హాస్యం అందిస్తూనే ఒక మంచి మెసేజ్ ఈ కథ ద్వారా అందించాం అని అన్నారు.


MYTHRI MOVIE MAKERS
Love comes Alive
THIS JUNE 20TH
IN CINEMAS
ఫణీంద్ర నర్సెట్టి చిత్రం
నవీన్ యెర్నేని Y. రవి శంకర్ నిర్మాణం
కొత్త ఆరంభాలు, కొత్త అనుభూతులు.
TEASER 2 - JUNE 7TH
సంగీతం హెషామ్ అబ్దుల్ వహాబ్
CEO చెర్రి ఛాయాగ్రహణం విశ్వనాథ్ రెడ్డి ఎక్సిక్యూటివ్ ప్రొడ్యూసర్ బాబా సాయికుమార్ వస్త్రాలంకరణ సుమయ ఆలం కూర్పు శశాంక్ మాలి, ఫణీంద్ర నర్సెట్టి
కళ అరవింద్ మూలె శబ్దాలంకరణ సింక్ సినిమా యాక్షన్ కొరియోగ్రఫీ వింగ్ చున్ అంజి పోస్టర్ డిజైన్ భరణి ధరన్ PRO వంశీ - శేఖర్
RKD STUDIOS




**RNI No.APTEL / 2001/4894,** Chitranjali Telugu Film Weekly, Edited - Printed & Published by Aedula Jayapraksh, # 3, Filmnagar Co-operative Housing Society Complex, Film Nagar, **Hyd-500096.**